ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 15, సెప్టెంబర్ 2022 16 పేజీలు



2లో...

## సమైఖ్యత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, భద్రాద్రికొత్తగూడెం : జిల్లాలో తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని



# భరోసా లేని.. బతుకులు

2లో..

ఆగని శ్రమ దోపిడి

గనులు దాటని కాంట్రాక్టు కార్మికుల రోదన

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర

### మారని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీవితాలు

కొత్తగూడెం-ప్రభాతవార్త : కనీస వేతనాలు అమలు చేయకుండా సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులను శ్రమ దోపిడీ చేస్తుంటే వారికి వత్తాసు పలుకుతోంది రాష్ట్ర ప్రభుత్వం. కాంట్రాక్టు వ్యవస్థ బానిస వ్యవస్థని, తెరాస ప్రభుత్వం వచ్చిన వెంటనే సింగరేణి సంస్థ లోని కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఆ హామీ ఇచ్చి 8 ఏళ్లు గడుస్తున్నా కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన హామీ అలానే ఉండిపోయింది. సంస్థ లాభాల్లోకి రావడానికి పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులు సమానంగా విధులు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ వారికి సరైన వేతనాలు కానీ, ఆరోగ్య భద్రత కానీ ఉద్యోగ భద్రత కానీ ఇప్పటి వరకు అమలవ్వడం లేదు.



2లో...

## ఆయిల్‌ఫెడ్ నర్సరీ.. అస్తవ్యస్తం ?

పలుకుబడిగలవాడిదే ఇక్కడ రాజ్యం

మొక్కల పంపిణీ కోసం ఇచ్చిన షెడ్యూల్ అమలవుతున్నదా

వినాయకపురం కేంద్రంగా అక్రమాలు

అమాయకులను దోచుకుతింటున్న దళారీలు

పామాయిల్ మొక్కలకు అధిక ధరలు

చైర్మన్ ఆశయాలకు తూట్లు

అశ్వారావుపేట-ప్రభాతవార్త : పామాయిల్ మొక్కల పంపిణీలో నిబద్ధతకోసం చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ఎంతగా ఆరాటపడుతున్నా..,క్షేత్ర స్థాయిలో మాత్రం అనేక లొసుగులు తప్పడంలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సీడ్‌లింగ్స్ కోసం దరఖాస్తుచేసిన రైతుల ఆర్డరాఫ్‌సీరియల్ విషయంలో పెద్దఎత్తున చేతివాటం సాగుతున్నదంటున్నారు.

ప్రస్తుతం ఆయిల్‌పాం సాగుకు విపరీతమైన గిరాకీ పెరిగిపోయిన నేపథ్యంలో అంట్ల కోసం ఎగబడుతున్నారు. ఎంతరేటయినా వెచ్చించి.., అర్జంట్‌గా నాటేయాలని ఎవరికివారే పోటీపడుతున్నారు. దీంతో అనేక గ్రామాల్లో దళారీలు పుట్టుకొచ్చి దోపిడీకి తెరతీశారు. ఇది చాలారోజులుగా ప్రహసనమే అయినా..,ఈఏడాది జూన్ మాసం నుంచి పరిస్థితుల్ని చక్కదిద్దేందుకు అధికారులు పగడ్బందీ చర్చలు చేపట్టాక దళారీ దందా మరింత పెరిగిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. వినాయకపురం గ్రామంలో బయటపడ్డ తాజా ఉదంతాలు అశ్వారావుపేట ఆయిల్‌ఫెడ్ నర్సరీ ప్రతిష్ఠని దెబ్బతీసేవిగా ఉన్నాయి. ఇదే గ్రామంలోని

2 లో..

## నేడు ఖమ్మంకు కూనంనేని

వరంగల్ క్రాస్‌రోడ్డు నుండి ర్యాలీ

కృష్ణా ఫంక్షన్‌హాల్‌లో అభినందన సభ

2లో...





2లో...

## మిరప, మొక్కజొన్న సేకరణ పూర్తి చేయాలి

జిల్లాకలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం ప్రభాతవార్త సెప్టెంబర్ 14

జిల్లాలో మిరప, మొక్కజొన్న సేకరణ కార్యాచరణ మేరకు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రజ్ఞా సమావేశ మందిరంలో మిరప, మొక్కజొన్న సేకరణపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనాలను బట్టి పకడ్బంధీ కార్యాచరణతో మిరప, మొక్కజొన్న సేకరణ

2 లో..

## దండకారణ్యంలో పోలీసు బాస్‌ల.. పర్యటన

-చెన్నాపురం సిఆర్‌పీఎఫ్ బేస్ క్యాంపు ప్రారంభించిన డీజీపీ మహేందర్‌రెడ్డి

-సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో సహబంతి భోజనం

-సిబ్బందికి దిశా నిర్దేశ్యం

చర్ల, ప్రభాతవార్త : తెలంగాణ ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని చెన్నాపురం బేస్‌క్యాంపును డీజీపీ మహేందర్‌రెడ్డి, సిఆర్‌పీఎఫ్ డీజీపీ కుల్దిదేవ్ సింగ్‌లు ప్రారంభించారు. బుధవారం హైద్రాబాద్ నుండి ప్రత్యేక హెలీకాప్టర్ ద్వారా చెన్నాపురం సిఆర్‌పీఎఫ్ క్యాంపుకు చేరుకున్నారు. అక్కడ నూతనంగా నిర్మితమైన క్యాంపు ప్రదేశాలను మొత్తం చుట్టు కలియ తిరిగారు. సిఆర్‌పీఎఫ్ క్యాంపుకు ముందుగా ఎస్పీ వినీత్, కొత్తగూడెం

ఏజెన్సీలో పర్యటిస్తున్న పోలీస్ అధికారులు →



# భరోసా లేని బతుకులు

**(మొదటి పేజీ తరువాయి..)**

సమాన పని సమాన వేతనం ఇవ్వాలన్న హైకోర్టు ఉత్తర్వులు కూడా సింగరేణిలో అమలు కాకపోవడంతో వారు శ్రమ దోపిడి గురైతూనే, పోట గడవడం కోసం బరోసాలేని ఉద్యోగాల చేస్తూ దయనీయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర..: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరు తమవంతుగా కీలక పాత్రను పోషించారు. సకల జనుల సమ్మెలో సింగరేణి పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులు నిరవధిక సమ్మెలో పాల్గోన్ని ఉద్యమానికి ఊపిరిలూది ఉద్యమాన్ని ఉవ్వేత్తున్న తమ బుజాలపై ఎత్తుకున్నారు. కొందరు ఆంధ్ర అధికారులు, ఆంధ్ర కాంట్రక్టర్ల కార్మికులను ఎన్నో ప్రలోభాలకు గురిచేసినా, బెదిరింపులకు పాల్పడినా బెదరకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే ఉద్యమంను కొనసాగించారు. అదే సమయంలో సీఎం కేసీఆరన ఇచ్చిన సకల జనుల సమ్మెలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పాల్గోనకుండా విధులకు హాజరైతే సింగరేణిలో నిరవధిక సమ్మె కొనసాగేదికాదు, తెలంగాణ ఉద్యమానికి ఊపుచ్చేది కాదు, తెలంగాణ ఉద్యమ బిడ్డలయిన కాంట్రాక్టు కార్మికుల పట్ల అటు యాజమాన్యం, ఆటూ ప్రభుత్వ ఇప్పటికైన ప్రత్యేక దృష్టి పెట్టి వారికి కనీస చట్టబద్ధమైన హక్కులు కల్పించాల్సిన ఆవశ్యకథ ఉంది.

### కాంట్రాక్టు కార్మికుల ప్రాణాలతో చెలగాటం: నిషేదిత ప్రాంతాల్లో పనులు

బంగారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణిలో 11 ఏరియాల్లోని సుమారుగా 23కు పైగా భూగర్భ, 19కి పైగా ఓపెన్ కాస్ట్ల్లో 30 వేల మందికిపై కాంట్రాక్టు కార్మికులు సుమారుగా 42వేల మంది పర్మినేంట్ కార్మికులతో కలిసి సమారుగా కార్మికులతో కలిసి సమానంగా పని చేస్తున్నారు. వీరికి సమాన వేతనం, చట్టబద్ధమైన హక్కులు కల్పిచకపోగా, వీరితో మైనింగ్ యాక్ట్ ప్రకారం నిషేదిత ప్రాంతాల్లో కాంట్రాక్టు కార్మికులతో పనులు చేయకూడదన్న నిభందనలు ఉన్నప్పటికీ వాటిని తుంగలోతొక్కుతున్న యాజమాన్యం రోడ్డు అండ్ బిల్డింగ్ యాక్ట్ ద్వారా నిషేదిత ప్రాంతాల్లో పనులను కాంట్రాక్టు కార్మికులతో చేపట్టి ప్రాణాలతో సింగరేణి యాజమాన్యం చెలగాటం ఆడుతుందని, కాంట్రాక్టు కార్మికులు భూగర్బ గనుల్లో పనులు చేసే వీలు లేనప్పటికీ ఉత్పత్తి లక్ష్యంగా పని చేపిస్తున్నారని ఆయా కార్మిక సంఘాల నాయకుల నుంచి విమర్శలు గుప్పుమంటున్నాయి.

### అంసెబ్లీ సాక్షిగా అబద్ధమాడిన కేసీఆర్:

1991 సంవత్సరం నుంచి సింగరేణి పని కాంట్రాక్టు కార్మికులు చేస్తున్నారు. అయ్యితే ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో ఏనాడూ కూడా కాంట్రాక్టు కార్మికులు సింగరేణి సంస్థలో లేరని ఒక్క ఆంధ్ర అధికారి కూడా అన్న దాఖాలు లేవు. కానీ బంగారు తెలంగాణ వస్తే తమ బతుకులు మారతాయని సీఎం కేసీఆర్ పోరాటంలో కీలకంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పోరాటం చేస్తే ఆ కార్మికుల కడుపుపై సీఆర్ కేసీఆర్ అంసెబ్లీ సాక్షిగా అబద్ధమాడి కాంట్రాక్టు కార్మికుల కడుపును కొట్టారు.

# ఆయిల్‌ఫెడ్ నర్సరీ అస్తవ్యస్తం ?

**(మొదటి పేజీ తరువాయి..)**



ఇద్దరు దళారీలమధ్యన ఏర్పడ్డ విబేధాలతో వ్యవహారం కాస్తా వీధిన పడింది. ప్రధానంగా ఇక్కడ వెలుగుచూసిన అంశాలేమిటంటే ..,వినాయకపురం కాలనీలో అశ్వారావుపేట-భద్రాచలం ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఒక కొబ్బరితోటకు చెందిన సర్వే నెంబర్లోని డిజిటల్ పాస్పుస్తకాన్ని ఫెడరేషన్కి చూపించి.. ,పామాయిల్ మొక్కలు డ్రా చేసి..,వీటిని ఈ వాస్తవ భూమితో సంబంధం లేని మరో ప్రదేశంలో నాటడం గమనార్హం. ఇప్పడికే ఇందులో ఓ 20 ఏళ్ళపైబడిన వయసున్న కొబ్బరి తోట ఉన్నప్పుడు..,అందులో కొత్తగా పామాయిల్ మొక్కలను ఏవిధంగా నాటుతారో..,ఫీల్డ్ఆఫీసర్ చెప్పాలి. పైగా ఇదేవిషయాన్ని సదరు ఉద్యోగిని ప్రశ్నించగా, ఆయన మరెన్నో ఆసక్తికర విషయాలను వెల్లడించడం జరిగింది. కొబ్బరితోట ఉన్న సర్వే నెంబర్..,తాను విజిట్ చేసిన ఫీల్డ్కి తేడా గ్రహించే సాంకేతిక పరిజ్ఞానం తనవద్ద లేదని, అందువల్ల సదరు రైతే మాఅందరినీ మోసం చేశాడని చెప్పారు. ఈ వ్యవహారాన్ని రెండు కోణాల్లో చూడాలి. మొదటిదేమంటే ఎక్కడో ఓచోట ఆ రైతు పామాయిల్ మొక్కల్ని సాగు చేశాడు కదా.,ఇది ఆనారోగ్యకర పర్యవసానమేదీ కాదుకదా ? అనే వాదన ఉంది. ఇదీ నిజమే.., మరి ఎవరికి వారు ఇలా దొంగతనాలు చేస్తుంటే.,సమాజాన్ని నిలువునా వంచిస్తుంటే.., ఇదీ సమంజసం కాదుకదా. దీనివల్ల నిజాయితీగా నిబద్ధతతో దరఖాస్తు చేసే ఇతర రైతుల ప్రెయారిటీ దెబ్బతినదా ? ఇక రెండో అంశానికి వస్తే, మెరిట్తో పనిలేకుండానే 40 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఇక్కడ కొందరు పలుకుబడిగల పెద్దలు సీడ్లింగ్స్ని అక్రమంగా పట్టుకుపోయినట్లు ప్రచారం జరుగుతున్నది. దీనిపై ప్రభాతవార్త ప్రాధమికంగా పరిశీలించి నప్పుడు ఫీల్డ్బాధ్యులు చెబుతున్న దానికీ వాస్తవానికి పొంతన కుదరడం లేదు. ఈ ఆరోపణలకు సంబంధించిన రైతుల ఆర్డరాఫ్ ప్రెయారిటీ వివరాలు చెప్పమని అడిగితే..,సదరు కిందిస్థాయి ఉద్యోగి పరస్పరవిరుద్ధమైన సమాధానాలు చెప్పాడు. "అవును నిజమే..,వీళ్ళకి ఇప్పుడే మొక్కలు వచ్చే పరిస్థితి లేదని..,కానీ ఓ కీలక అధికారి తనతో బలవంతంగా సంతకాలు చెయించి దొడ్డిదారిన పనికానిచ్చారని" ఓసారీ.., "కాదు కాదు, షెడ్యూల్ జాబితాలో పేర్లు ఉన్నాయని" మరో సారీ చెప్పాడు. ఈరెంటిలో ఏది నిజమో అధికారులు తేల్చాలి. షెడ్యూల్ లిస్ట్ని పరిశీలిస్తే అందులో ఆ వ్యక్తులకు ఎక్కడా చోటు కనపడలేదు. డివిజినల్ కార్యాలయంలో నోటీస్బోర్డులో ఈ జాబితాని డిస్ప్లేచేశారు. అందులో చూసుకోమని డిఎం ఉదయ్‌కుమార్ ప్రభాతవార్తకు చెప్పడంతో..,దాన్ని పరిశీలిస్తే "ఆగష్టు-2022" షెడ్యూల్లో ఈ వినాయ కపురంలోని వివాదానికి సంబంధించి ఆధారాలేవీ లేవు. ఇదేమిటని అడిగితే నోటీస్ బోర్డులో పెట్టిన జాబితా వేరు.., కార్యాలయం లోపల కంప్యూటర్లలో ఉన్న పేర్లు వేరని చెబుతున్నారు. మరి ఈ గందరగోళం ఏమిటో అర్ధంకావట్లేదు. దీన్నిబట్టి చూస్తే డివిజినల్ కార్యాలయంలో ఏదో జరుగుతున్నదనే అనుమానాలు కలుగకమానవు. రెండు నెల్లక్రితం ఛైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ఇక్కడికి వచ్చి "మార్చి-2023" వరకూ నెలలవారీగా మొక్కలు పొందేందుకు అర్హులైన వారి జాబితాని అధికారికంగా వెల్లడించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ అక్రమాలు జరుగరాదని ఆయన మరీమరీ చెప్పివెళ్ళారు. తీరా గడచిన రెండు నెల్లుగా పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నది. అంతా అస్తవ్యస్తంగా తయారయింది. మొక్కల జారీ అనేది షెడ్యూల్ ప్రకారంగానే జరుగుతున్నదా లేదా అనేదానిపై అనుమానాలు పెరిగిపోతున్నాయి. ఎందుకంటే వినాయకపురం లోని కొబ్బరితోట యజమానురాలి పేరు ప్రెయారిటీలో ఉన్నదని ఆ ఫీల్డ్ ఉద్యోగి ప్రభాతవార్తకు చెప్పడం, తీరా వెరిఫై చేస్తే ఆ పేరు లేకపోవడం, ఇదేమిటని ప్రశ్నిస్తే ఫోన్ స్విఛ్ఛాఫ్.,ఈ పర్యవసానాలు ఈ డివిజినల్ కార్యాలయ ప్రతిష్ఠని పెంచుతాయో మరింకేం చేస్తాయో వాళ్ళే ఆలోచించుకోవాలి. పని వత్తిడి తీవ్రంగా ఉన్నది. క్షేత్రస్థాయిలో నిర్వహణ చాలా కష్టంగా కనిపిస్తున్నది. ఈ పరిస్థితుల్ని సావకాశంగా తీసుకుని మొక్కల పంపిణీలో అక్రమాలు పెచ్చుమీరిపోతున్నట్లు అధికారుల పొంతనలేని సమాధానాలే చెబుతున్నాయి.

### ఫీల్డ్‌స్టాఫ్‌ని బెదిరిస్తున్నారా ?

అర్హత లేని రైతులకు కూడా వాళ్ళ సీనియారిటీతో నిమిత్తం లేకుండా మొక్కలివ్వాలంటూ. .,తనను బెదిరించి అక్రమాలు చేయించారంటే ఓ కిందిస్థాయి ఉద్యోగి ప్రభాతవార్త అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆవేదన వ్యక్తం చేశాడు. తాము చాలా చిన్నఉద్యోగులమని, ఏమైనా జరిగితే తమ ఉపాధి పోతుందని, ఆయినా గతిలేని పరిస్థితుల్లో అక్రమాలకు తలొగ్గడం జరిగిందని చెప్పాడు. ఇందులో ఎంతవరకూ నిజముందో తెలియదు. బహుశా అడ్డగోలు ఆరోపణే అయి ఉండవచ్చు. లేదా నిజం కూడా కావచ్చు. ఒకవేళ అవాస్తవమే అయిన పక్షంలో..,తన పై ఉద్యోగి మీద ఓ చిరుద్యోగి ఇలా బరితెగించి ఆరోపణ చేశాడంలే..,అసలిక్కడ ఎడ్మిని స్ట్రేషన్ బతికు న్నదని అనుకోలేము. క్రమశిక్షణ లోపించిన వ్యవస్థ అస్తవ్యస్తం కాక ఏమవుతుంది ? మరోకోణంలో చూస్తే ఆ క్షేత్రస్థాయి ఉద్యోగి చెప్పిది నిజమే అయితే కనుక.., కీలక ఉద్యోగులే అక్రమాలను నిర్భీతిగా సాగిస్తున్నారని ప్రత్యే కంగా చెప్పక్కర్లేదు. ఈ తాజా పర్యవ సానాలు మాత్రం అశ్వారావుపేట ఆయిల్‌ఫెడ్ నర్సరీని మరోమారు బజారుకీడుస్తున్నాయి. పామాయిల్ మొక్కలను రైతుకి జారీ చేసేప్పుడు ఖచ్చితంగా ఆయా భూముల్లో గోతులు తీయించి, మొక్కలను దగ్గరుండి నాటించాలి. ఇది విధిగా చెయాల్సిన పని. దీన్నికూడా గాలికొదిలేశారు. తిరుమలకుంట ప్రాంతానికి చెందిన ఓ రైతుకి ఇవ్వబడిన పామాయిల్ అంట్లు..,ఏలూరుజిల్లాకు తీసుకువెళ్ళి దాచుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఇక్కడ అంతా సిద్ధమయ్యాక అక్కడి నుంచి తీసుకువచ్చి నాటుతారన్నమాట. ఇలా తెలంగాణా మొక్కలు రాష్ట్రాలే దాటిపోతుంటే డివిజినల్ కార్యాలయం కళ్ళుమూసు క్కూర్చున్నది. ఛైర్మెన్‌గారూ..,మళ్ళీ మీరొచ్చి ఈ అంశాలపై లోతుగా అధ్యయనం చేయాలి. తగినంత ఫీల్డ్‌స్టాఫ్‌ని అందుబాటులో ఉంచాలి. దరఖాస్తుదారుల ఆర్డరాఫ్‌సీరియల్ నిజాయితీగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలి. డివిజిన్ జారీచేసిన రైతుల జాబితాతో..,మీరు ముందుగా ప్రకటించిన షెడ్యూల్‌ని సరిచూసుకుంటే మొత్తం రంగు బయటపడుతుంది

### అక్రమాలు అవాస్తవం : డివిజినల్ మేనేజర్ ఉదయ్‌కుమార్

దీనిపై డివిజినల్ మేనేజర్ ఉదయ్‌కుమార్ వద్ద ప్రస్తావించగా..,వినాయకపురం కొబ్బరితోట వ్యవహారంమీద విచారణ చేస్తామన్నారు. తత్తిమా 40ఎకరాల పంపిణీకి సంబంధించి ఫీల్డ్‌స్టాప్ పరిశీలన ఆధారంగానే డెలివరీ జరుగుతుందని, షెడ్యూల్‌జాబితాని ఎక్కడా బ్రేక్‌చేసే పరిస్థితి ఉండదన్నారు. ఫీల్డ్‌స్టాఫ్‌ని బెరిరించి అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలేవీ తన దృష్టికి రాలేదని వెల్లడించారు.

# సమైఖ్యత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ అన్నారు. బుధవారం నాడు హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి మూడు రోజుల పాటు నిర్వహించు తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, ప్రాజెక్టు అధికారులు, పోలీసులు, ఉన్నత అధికారులతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను జిల్లాలో సెప్టెంబర్ 16 నండి 18 వరకు నిర్వహించాలని, 16న ప్రతి నియోజక వర్గంలో నిర్వహించే ర్యాలీ, రూట్ మ్యాప్ తయారు చేయాలని సూచిం చారు. నియోజకవర్గం కేంద్రాల్లో ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధుల సహకారంతో 15వేల మందితో భారీ ర్యాలీ సమావేశం నిర్వహించాలని, ర్యాలీ అనంతరం నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతున్న నేపధ్యంలో భోజనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, అధిక సంఖ్యలో కౌంటర్లు మండలాల వారిగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. 17న జిల్లా కేంద్రాల్లో ముఖ్య అతిధిచే జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని, హైదరాబాదులో జరిగే ఆదివాసీ భవన్, బంజారా భవన్ ప్రారంభానికి జిల్లాకు కేటాయించిన లక్ష్యాల మేరకు గిరిజన తెగకు చెందిన వారిని తరలించాలని, బస్సు, భోజన సౌకర్యాలు కల్పించేం దుకు అదనపు నిధులు విడుదల చేస్తామని తెలిపారు. సెప్టెంబర్ 18న జిల్లా కేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రముఖ కళాకా రులను, స్వాతంత్ర సమరయోధులకు సన్మానం చేయాలని ఆయన తెలి పారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయ భవనాలు, ట్రైకలర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, సుందరీ కరణకు చర్యలు తీసుకో వాలని ఆయన అన్నారు. 17వ తారీఖు నాడు గిరిజన భవన్, బంజారా భవన్ ప్రారంభానికి ఏజెన్సీ ఏరియా పరిధిలోని ఉద్యోగులను, గిరిజన కల్చర్‌కు సంబంధించిన బృందాలను, ప్రత్యేక బస్సులు ద్వారా పంపించడం జరుగుతుందని, వారకి భోజన సౌకర్యాలు ఏర్పాటు చేసి, కార్యక్రమం ముగియగానే తిరిగి వారి వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పీవో తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో సహాయ ప్రాజెక్టు అధికారి డెవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో పోలీసు బాస్‌ల పర్యటన

ఓఎస్‌డీ సాయిమనోహర్, ఏఎస్పీ రోహిత్‌రాజ్ చేరుకున్నారు. డీజీపీకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. మావోయిస్టు వ్యవస్థ నిర్మూలన కోసం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో కేంద్ర బలగాలను పటిష్టం చేసేందుకు ప్రత్యేకంగా క్యాంపులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. చెన్నాపురం, పూసుగుప్ప, ముంజుపెల్లి, చెలిమెల, తిప్పాపురం, కలివేరులో క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం మరియు సిఆర్‌పిఎఫ్ బలగాలు సమన్వయంతో మావోయిస్టు కదిలికలపై నిఘా ఏర్పాటు చేసి చర్యలు చేపట్టడం జరుగు తుందని అన్నారు. అమాయక ఆదివాసీ గిరిజనులపై దుష్చర్యలకు పాల్ప డుతున్న మావోయిస్టులు తెలంగాణలో ఆదరణ కోల్పోయారని అన్నా రు. అనంతరం సిఆర్‌పిఎఫ్ డిజీపీ కుల్దీదేవ్‌సింగ్ మాట్లాడుతూ .. మావోల కట్టడి లో భాగంగా తెలంగాణ ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతాల పోలీసుల పనితీరు ప్రశంసనీయమని అన్నారు. ఈ సందర్భంగా పోలీసు బలగాలను తగిన సూచనలు చేశారు. అనంతరం అక్కడ వారితో కలిసి సహబంది భోజ నం చేశారు. డీజీపీ వెంట అడిషనల్ డీజీపీ ఎస్.ఎస్.ఛతుర్వేది, సౌత్ జోన్ సిఆర్‌పీఎఫ్ అడిషనల్ డీజీ నలిని ప్రభాత్, కదరం సెక్టార్ సిఆర్‌పీఎఫ్ ఐజీ, మహేష్‌చంద్ర లడ్డా, సిఆర్‌పీఎఫ్ డీఐజీ రాజీవ్‌కుమార్ ఠాగూర్, డీఐజీ ఎస్ ఎస్ మిశ్రా అన్నారు. డీజీపీ పర్యటనలో భాగంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

# మిరప, మొక్కజొన్న సేకరణ పూర్తి చేయాలి

పూర్తిచేయాలన్నారు. జిల్లాలో 2021-22 సంవత్సరంలో 2000 మెట్రిక్ టన్నుల మిరప సేకరణ లక్ష్యం కాగా, 1254 మంది రైతుల నుండి రూ.36.97 కోట్ల విలువ గల 2147 మెట్రిక్ టన్నుల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. 2022-23వ సంవత్సరానికి గాను జిల్లాలో 4251 మంది రైతులు 10200 ఎకరాల్లో మిరప సాగు చేస్తున్నట్లు, సుమారు 102000 క్వింటాళ్ల దిగుబడి అంచనా ఉన్నట్లు ఆయన అన్నారు. 2022-23 ఖరీఫ్‌లో 135మంది రైతులు 722 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారని, సుమారు 18050 క్వింటాళ్ల దిగుబడి అంచనా ఉందని, అలాగే రబీ సీజన్‌లో 725 మంది రైతులు 11300 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తారని, సుమారు 2,82,500 క్వింటాళ్ల దిగుబడి అంచనా ఉందని ఆయన తెలిపారు. సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సెర్ఫ్ హైదరాబాద్ ఫామ్ విభాగం డైరెక్టర్ రజిత, డీఆర్డీవో విద్యాచందన, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, ఎఫ్‌పివోలు, అధికారులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

జా వు ు న



***బోనకల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :***

రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం డీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మంగళవారం సాయంత్రి చోటు చేసుకుంది. స్దానికులు తెలిపిన వివరాల ప్రకారం.... జానకీపురం గ్రామానికి చెందిన చిలక వెంకటరత్నం (48) ఇద్దరు కుమారులు, తన చిననన కుమారుడు భరత్‌తో కలిసి పని నిమిత్తం బోనకల్ వచ్చారు. పని ముగించుకొని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో రావినూతల వదనద గల హెచ్‌పి పెట్రోల్ బంక్ దగ్గరలో గల తైవాస్ మెకానిక్ షాప్ దగ్గరకు వెళ్ళేందుకు తన బైక్‌ను అక్కడే ఉన్న కుమారుడి వద్ద విడిచి పెట్టి షాప్ వద్దకు వెళ్ళేందుకు దారెల్లి నరేషన తండ్రి నాగేశ్వరరావు ఏపీ29 క్యూ 9110 (పల్సర్) బైక్ పై తన కుటుంబ సభ్యులతో కలిసి అతివేగంతో వచ్చి వెంకటరత్నంను ఢీ కొట్టడంతో వెంకటరత్నం అక్కడే రోడ్డుపై పడడంతో తన తల వెనుక భాగంలో తీవ్ర గాయాల పాలవ్వడంతో హుటాహుటిన అతన్ని ఖమ్మంలోని ఓ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుదవారం తెల్లవారు వెంకటరత్నం మృతి చెందాడు. వెంకటరత్నం మృతి పట్ల గ్రామ సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, మండల రేషన్ డీలర్లు సంఘం తమ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు. వెంకటరత్నం మృతితో గ్రామంలో ఒక్కసారిగావిషాదఛాయలు అలుముకున్నాయి. వెంకటరత్నం చిన్న కుమారుడు భరత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# ఘనంగా దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

***కామేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:***



కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి,టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను కొత్తలింగాల కోటమైసమ్మ ఆలయంలో పార్టీ శ్రేణులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం ఆవరణలో భారీ కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అభిమానులు,పార్టీ శ్రేణులు కోలాహలంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి,జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్,ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాధరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్‌నాయక్,మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్లా మల్లయ్య,యూత్ అధ్యక్షులు దేవుండ్ల రామకృష్ణ,కిసాన్ సెల్ అధ్యక్షులు వరికొల్లు సైదులు,లాల్యతండా,జాస్తిపల్లి సర్పంచ్‌లు మాలోతు రామచందర్, నిక్కిలి కళావతి, ఉప సర్పంచులు బానోత్ బాబు,భూక్యా సునీతశ్రీరాములు, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, కొత్తలింగాల, ముచ్చెర్ల, కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకుమళ్ళ బుచ్చయ్య, దాసరి శ్రీను, భూక్యా లాలునాయక్,మండల నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, చామంతుల విశ్వనాధం,బండి నర్సింహారావు, భూక్యా బాలునాయక్, నల్లమోతు వెంకటనర్సయ్య,హెచ్చు బ్రహ్మం, కమటం వీరయ్య, తోటకూరి శ్రీనివాసరావు, కమటం వెంకటేశ్వర్లు, తంగళ్ళపల్లి తిరుపతయ్య, గాడేపల్లి సైదులు, శ్రీనివాస్‌గౌడ్, సైదులు,బత్తుల నాగరాజు,మండల యువజన నాయకులు దొడ్ల వేణు,మాలోతు భావుసింగ్, బానోత్ ఉపేందర్, వెంకటేష్, మాలోత్ ప్రేమ్‌కుమార్, పండుగ కోటేశ్వరరావు,గుగులోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.దామోదర్‌రెడ్డికిఫోన్ చేసి పుట్టిన రోజు శుభాకంక్షాలు తెలిపారు.

## బహిరంగ సభ , భోజన ఏర్పాట్లు



***సత్తుపల్లి,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:***

సత్తుపల్లిలో 16 , 17,18 వ తేదీలలో నిర్వహించ తలపెట్టిన జాతీయ సమైఖ్య వజ్రోత్సవ వేడుకల ఏర్పాట్లను అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య , ఏసీపీ ఎన్. వెంకటేష్, ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ, సీఐలు టి. కరుణాకర్, సీహెచ్. అనూక్‌లు, కమిషనర్ సుజాత, మున్సిపల్ చైర్మన్ మహేష్‌లు పరిశీలించారు. 16వ తేదీన జేవీఆర్ డిగ్రీ కళాశాల వద్ద 15 వేల మందితో భారీ బహిరంగ సభ, ర్యాలీ నిర్వహించే స్థలాన్ని బుధవారం గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. ర్యాలీగా వెళ్లే వారికి ఎంఆర్ గార్డెన్‌లో మహిళలకు, లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలులోపురుషులకు భోజన ఏర్పాట్లు సిద్ధం చేసే హాల్స్‌ను పరిశీలించారు. వీరితో పాటు ప్రైవేటు విద్యా సంస్థల బాధ్యులు కూసంపూడి మధుసుధన్‌రావు, జి. లింగారెడ్డి, జి. నర్సింహారెడ్డి, ఎం. ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, భగవాన్ రెడ్డి, నాయుడు వెంకటేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్‌లు, పాల్గొన్నారు.

## గ్యాస్ ప్రమాద బాధితులకు పరిహారం

***కామేపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:***

పండితాపురం గ్రామంలో ఓ ఇంట్లో 2019లో గ్యాస్ సిలిండర్ లీకై ఇంట్లోని 5గురు మంటల్లో కాలి తీవ్ర గాయాలపాలై మరణించిన బాధితులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇండియన్ ఆయిల్, గ్యాస్ కంపెనీ వారు పరిహారం ప్రీమియం ద్వారా మంజూరైన రూ.6 లక్షలు,రూ. 8లక్షలు,రూ 14లక్షల ప్రమాద భీమా 3 చెక్కులను బుధవారం హైదరాబాద్‌లోని వారి అధికారిక నివాసంలో బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్యాస్ డీలర్ల సంఘం అధ్యక్షులు మేళ్ళచెరువు వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, నాగసాయి, ఖమ్మం గ్యాస్ ఏజెన్సీ అధినేత నగేష్, బాధిత కుటుంబ సభ్యులు, పల్లె వెంకట్‌రాములు, చంద్రకళ, ఉష, అంబడిపూడి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సీపీఐ కార్యకర్త మృతి



***బోనకల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :***

మండలంలోని రాయన్నపేట గ్రామానికి చెందిన సీపీఐ కార్యకర్త తోటపల్లి వెంకటేశ్వర్లు (50) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి పార్టీ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్ పార్టీ జెండాను కప్పి,పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతునికి కుమారుడు కుమార్తె ఉన్నారు. మృతిని కుటుంబానికి బత్తినేని చారిట్రబుల్ ట్రస్ట్ రూ. 3వేలను, సొసైటీ డైరెక్టర్లు మరీదు ఈశ్వరమ్మ, మరీదు వెంకటేశ్వర్లు రూ. 1000లను అందజేశారు. నివాళులర్పించిన వారిలో బొమ్మినేని కొండలరావు, ఏలూరు పూర్ణచందు, తోటపల్లి ఆనందరావు, వల్లేబోయిన వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచార గృహంపై పోలీస్‌ల దాడి

***కల్లూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త***

కల్లూరు మేజర్ గ్రామపంచాయితీ పరిధిలోగల శ్రీరాంపురంలో మంగళవారం నాడు విశ్వసనీయ సమాచారం మేరకు కల్లూరు ఎస్సై కె. వెంకటేష్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా ఆర్గనైజర్ బృందం నాగమణి (నడిపించే మహిళా వ్యక్తి) తో పాటు మరి కొందరు మహిళలను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా అసలు విషయం బయటకు వచ్చిందని కె. వెంకటేష్ తెలిపారు. పూర్తి వివరాలిలా ఉన్నాయి.. కృష్ణా జిల్లా గంపలగూడెం మండలం, పెనుగొలను గ్రామానికి చెందిన బంధం నాగమణి గత కొంత కాలంగా శ్రీరాంపురంలో ఓ గృహాన్ని కిరాయికి తీసుకొని అందులో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీస్‌వారికి విశ్వసనీయ సమాచారం అందటంతో ఎస్సై హుటాహుటీన అట్టి వ్యభిచార గృహంపై దాడులు నిర్వహించగా అక్కడ బంధం నాగమణితో పాటు మరి కొందరు మహిళలు పట్టుబడ్డారు. అట్టి వారిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి నాగమణిపై ఇంమోరల్ ట్రాపికింగ్ ప్రవీణ్షన్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## సాగులో ఉన్న పోడు భూములకు సర్వే చేసి పట్టాలు ఇవ్వాలి

***టేకులపల్లి, ప్రభాతవార్త:***

గిరిజన గ్రామాల్లో సాగులో ఉన్న పోడు భూములకు సర్వే చేసిన పట్టాలు ఇవ్వాలని పోడు భూములపై ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగులోత్ రాంచందర్ బుధవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి ఇచ్చిన జీవో ప్రకారం గిరిజనులకు న్యాయం చేయాలన్నారు. లేని యెడల రాబోయే ఎన్నికల్లో గిరిజనులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## తాళాలు వేసి ఉన్న ఇంట్లో చోరీ



***అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:***

మండల కేంద్రం అశ్వారావుపేటలో తాళాలు వేసిఉన్న ఇంట్లో దొంగలు ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల సిమెంట్‌రోడ్‌లో నివాసం ఉంటున్న శీమకుర్తి నర్సింహారావు ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు ప్రవేశించి ఇంటి తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించి బీరువా తెరిచి అందులో గల రూ.20వేల నగదు, వెండి వస్తువులు, బంగారు బ్రాస్లెట్‌ను ఎత్తుకుపోయారు. గృహ యజమాని వేరే గ్రామం వెళ్ళి రాత్రి 11గంటలకు ఇంటికి వచ్చి చూడగా తలుపులు పగులగొట్టి ఉండటాన్ని గమనించి పోలీస్‌లకు సమాచారం అందించారు. కాగా పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఇదిలా ఉండగా ఇదే ఇంట్లో గతంలో కూడా దొంగలు ప్రవేశించి చోరీకి పాల్పడటం జరిగింది.

## ర్యాలీ నిర్వహణ స్థలాన్ని పరిశీలించిన ఏఎంసీ చైర్మన్



***ఇల్లెందు, ప్రభాతవార్త :***

తెలంలగాణ జాతీయ సమైక్యత దినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు ఈనెల 16న ఇల్లెందులో నిర్వహించ తలపెట్టిన భారీ ర్యాలీ స్థలాన్ని బుధవారం ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ పరిశీలించారు. ర్యాలీకి సంబంధించిన ఏర్పాట్లను ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సూచన మేరకు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇల్లెందు పట్టణంలోని జేకే కాలనీ సమీపంలోని సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడా మైదానాన్ని వారు పరిశీలించారు. కార్యక్రమంలో ఇల్లెందు తహసిల్దార్ కృష్ణవేణి, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, వార్డు కౌన్సిలర్ జేకే శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డిలు ఉన్నారు.

## మరోసారి మోసం చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం

***గుండాల, ప్రభాతవార్త:***

జీవో నెం.140 విడుదల పోడు పట్టా ఎరగా చూపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా తెరాస ప్రభుత్వం చూస్తుందని ప్రజాపంథా సబ్‌డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ అన్నారు. ఎనిమిదేళ్ల కాలంలో వేలాది కాలంలో వేలాది ఎకరాలను ప్రభుత్వం ఆక్రమించిందని అన్నారు. పంట భూములను సైతం నాశనం చేసి పోడు రైతులపై కేసులు పెట్టిన ఘనత తెరాస ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పోడు రైతులకు పట్టాల పేరుతో ఓటు బ్యాంకుగా మార్చుకునేందుకు కుట్రలు చేస్తుందని అన్నారు.ఎమ్మెల్యే రేగా కాంతారావు పరిధిలో వేలాది ఎకరాలను రైతులు కోల్పోయారని, ఈ విషయం ఎమ్మెల్యేకు తెలియదని కాదని ఐనప్పకటికీ ఇప్పుడు ప్రభుత్వం రైతులను మోసం చేయడమే కాకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. మరోసారి జీవో నెం.140 విడుదల చేసి మోసం చేసేందుకు యత్నిస్తే ప్రజల నుంచి పూర్తి వ్యతిరేకత వ్యక్తమవుతుందని అన్నారు.




# సెప్టెంబర్ 17న బ్లాక్‌డేగా పాటించండి: ఆజాద్

చర్ల, ప్రభాతవార్త : విముక్తి జాతీయ సమైక్యత దినాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 17వ తేదీని బ్లాక్ డేగా పాటించాలని సీపీఐ (మావోయిస్టు) భద్రాద్రికొత్తగూడెం - అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ బుధవారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. బిజేపీ - టిఆర్ఎస్ ప్రకటించారని, ఈ ఎత్తుగడలు చరిత్రను వక్రీకరించడమే కాదు .. తెలంగాణ ప్రజల తెగువను, బలి దానాలను అవమానించడం, కేంద్రంలో, రాష్ట్రంలో దోపిడీ ప్రభుత్వాలను మరింత పట్టిష్టం చేసుకునేందుకు ఉద్దేశించినవని ఇవి ఆధునిక నైజం పాలనకు నిదర్శనాలని ఆరోపించారు. శతాబ్ద కాలంగా దోపిడికి వ్యతిరేకంగా రైతాంగం, ఇతర పీడిత ప్రజల చేసిన తిరుగుబాటు చారిత్రాత్మక తెలంగాణ సాయుధ పోరాటం, భూస్వామ్యానికి,



రాచరికానికి వ్యతిరేకంగా సాగిన పోరాటమని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్రంలో నడుస్తున్న ఆదునిక నైజాం పాలనకు ఇస్తున్న వ్యతిరేకతన నుండి యువతను మళ్లించడానికి నేటి బిజేపీ - టిఆర్ఎస్ సెప్టెంబర్ 17న విముక్తి జాతీయ సమైక్యత దినంగా జరుపుకుంటున్నాయని, చరిత్రను ఈ రకంగా వ్యతిరేకించడాన్ని ప్రతిఘటించాల్సిందిగా మా డివిజన్ కమిటీ ప్రజాస్వామిక, విప్లవ, ప్రగతిశీల, యువ, శక్తులకు ప్రజలకు అందరికి పిలుపునిస్తుందని పేర్కొన్నారు ఈ రకంగా మనం మన చరిత్రను, పోరాటాన్ని, త్యాగాలను ఉనికిని కాపాడుకోగలుగుతామని, బానిసంకెళ్ళను తెంచడానికి తమన ప్రాణాలను అర్పించిన సోహబ్ ఉల్లీహ్‌ఖాన్, మౌల్విల్లీవుద్దీన్, తుర్రె బాడీఖాన్, జర్నలిస్టు షోయబుల్లీఖాన్, కొమురం భం, దొడ్డి కొమరయ్య, బందగీ, ఐలమ్మలను చరిత్ర ఎన్నడూ మరిచి పోదని తెలిపారు. సెప్టెంబర్ 17న తెలంగాణ చరిత్రలో బ్లాక్ డే గా పాటించాల్సిందిగా మా డివిజన్ కమిటీ పిలుపునిస్తుందని పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొని ఉంది.

## ఆర్లగూడెంలో పోషణమాసోత్సవాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పెద్ద ఆర్లగూడెం గ్రామంలో ఐసీడీఎస్ దుమ్ముగూడెం ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు బుధవారం జరిగాయి. ఆర్లగూడెంగ్రామంలో ఉన్న సబ్‌సెంటర్ నందు తల్లులు, గర్భిణీలు పిల్లలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీలకు స్థానిక సర్పంచ్ కొర్సా సునీత, ఆయుర్వేదిక డాక్టర్. ఉషారాణి సూపర్‌వైజర్ ధనలక్ష్మి, సీమంతాలు నిర్వహిం చారు. గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకో వాలని వారు తెలిపారు. హెల్త్ సూపర్‌వైజర్ సాగర్, ఏఎన్ఎం నర్సమ్మ, పలువురు అంగన్‌వాడీ టీచర్లు ఆషావర్కర్లు పాల్గొన్నారు.

## ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సర్పంచులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ ఎస్ఐ సంతోష్ కుమార్‌ను స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. అయినను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ, సర్పంచులు సోంపల్లి సర్పంచ్ వీరాంజనేయులు, ఉప్పసాక సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు, నకిరిపేట సర్పంచ్ శర్పా వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు మల్సూర్, ఆదివాసీ సంఘం మండల భాద్యులు తాటి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఎమ్ఎల్‌హెచ్‌పీ నియామకాల్లో బ్రిడ్జి కోర్సు అంశాన్ని తీసి వేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ఎం.ఎల్.హెచ్.పీ పోస్టులకు విడుదల చేసిన నోటిఫికేషన్‌లో బ్రిడ్జికోర్సు అనే అంశాన్ని పొందుపరిచారని, దాని వలన ధరఖాస్తులను నిరాకరిస్తుండడంతో అభ్యర్థులు వాపోతున్నారు. వెంటనే బ్రిడ్జికోర్సు అంశాన్ని తొలగించాలని బిఎస్పీ మండల అధ్యక్షుడు భీమ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్రిడ్జికోర్సు అంశంలో ఉండడం వలన అభ్యర్థులు అయోమయంలో ఉన్నారని, దీనిపై ప్రభుత్వం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## భద్రాచలంలో మోటార్ సైకిళ్ల ఘరానా దొంగలు అరెస్టు

### -అరెస్ట్ వివరాలను వెల్లడించిన ఏఎస్పీ రోహిత్ రాజ్

భద్రాచలం,క్రైమ్ ప్రభాతవార్త :



అతను ఒక సాధారణ ప్రైవేట్ ఉద్యోగి .. వచ్చే ఆదాయం విలాసాలకు సరిపోవట్లేదని మోటార్ సైకిల్‌లను చోరీ చేయడమే పనిగా పెట్టుకున్నాడు. భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్, ఇండ్ల ముందు డూప్లికేట్ తాళంతో సుమారు 15 మోటార్ సైకిళ్లను రాత్రి వేళలో దొంగతనం చేసి, తెలంగాణ రాష్ట్ర సరిహద్దులు దాటించాడు. ఆ డబ్బులతో జల్సా జీవితం మొదలుపెట్టాడు. చివరకు భద్రాచలం పోలీసు వారికి చిక్కాడు. వివరాల్లోకి వెళితే ప్రైవేట్ ఉద్యోగం చేసే దేవరపల్లి గ్రామం చర్ల మండలానికి చెందిన కారం కృష్ణమూర్తి భద్రాచలం పట్టణంలో మోటార్ సైకిల్‌లను రాత్రి వేళలో దొంగతనాలకు అలవాటు పడ్డాడు. పోలీసు వారు తమ దైన శైలిలో విచారిస్తే మొత్తం 15 మోటార్ సైకిల్‌ల వరకు దొంగిలించి, కృష్ణా జిల్లా విస్సన్న పేట మండలానికి చెందిన కేదాసీ రాముకు తక్కువ ధరలకు అమ్మినట్లుగా నేరం ఒప్పుకున్నాడు. పోలీసు వారు 12 మోటార్ సైకిల్‌లను స్వాధీనం చేసుకున్నారు. మూడు మోటార్ సైకిల్‌లను గుర్తించాల్సి ఉంది. భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఎస్ఐ మధు ప్రసాద్ పాల్గొన్నారు. మోటార్ సైకిల్‌లో దొంగను పట్టుకొనడంలో ప్రతిభ కనబరిచిన హెడ్ కానిస్టేబుళ్ళు సూర్యం, శంకర్‌లు, కానిస్టేబుల్లు శంకర్, లక్ష్మణ్, రామారావులను భద్రాచలం ఏఎస్పీ అభినందించారు.

## బ్రిలియంట్ స్కూల్‌లో ఘనంగా హిందీ భాషా దినోత్సవం

సారపాక, ప్రభాతవార్త : స్థానిక సారపాక బ్రిలియంట్ హై స్కూల్ నందు విద్యార్థులు హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హిందీ దివాస్‌ను పురస్కరించుకొని విద్యార్థులకు హిందీ పండిట్ షబానాజీ హిందీ భాషా గొప్పతనం గురించి తెలియజేశారు. హిందీ దివాస్‌పై విద్యార్థులకు వ్యాసరచన, ఎస్ఐ కొషన్స్, డిబేట్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బి.ఎస్ఆర్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో రెండో స్థానం హిందీ భాష అని తెలియజేశారు. హిందీ మన జాతీయ భాష, ఈ భాష అఖండ భారతీయులను ఏకతాటిపై నడిపేందుకు ఎంతగానో సహాయపడుతుంది అన్నారు. అందుకే హిందీ భాషను నేర్చుకుంటే మనం ఎక్కడికి వెళ్ళినా భాషా సమస్య ఉండదు అని తెలియజేశారు. అందరూ హిందీ భాషను నేర్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలచజేశారు. అనంతరం నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎస్ఆర్ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎస్ఆర్ మిస్సెస్ స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి

### - జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని మార్కెట్ యార్డ్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బుధవారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి ఆధ్యక్షతన నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ సమావేశానికి ముఖ్యఅతిథిగా బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 16,17,18 తేదీలలో మూడు రోజుల పాటు జరిగే తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్యవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 16వ తేదీన పినపాక నియోజకవర్గం కేంద్రమైన మణుగూరులో 15వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ



ర్యాలీకి ప్రతి గ్రామ పంచాయతీకి 150 మందికి తగ్గకుండా హాజరుకావాలని అన్నారు. 17వ తేదీన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. అదే రోజున హైదరాబాదులో ఆదివాసీ భవన్, సేవాలాల్ భవనాలను సీఎం కేసీఆర్ ప్రారంభిస్తున్నారని అన్నారు. అనంతరం పబ్లిక్ గార్డెన్లలో పబ్లిక్ మీటింగ్ ఉంటుందని అన్నారు. విజయవంతం చేయాలని సూచించారు. 18న జిల్లా కేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మొత్తంగా మూడు రోజులపాటు జరిగే వేడుకల్లో యావత్ ప్రజానీకం భాగ్యస్తులు కావాలని, వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొడియం ముత్యాలమ్మ, సొసైటి చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, సారపాక టౌన్ టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, మాజీ జెడ్పిటిసి భూపల్లి నరసింహరావు, నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచందర్‌రావు, టిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు యల్లంకి లలిత, పినపాక నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ పరిశీలికులు మెడిగం లక్ష్మీనారాయణ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పొడియం నరేందర్, బండారి లక్ష్మీనారాయణ, ఆవుల నాగిరెడ్డి, వలదాసు సాలయ్య, సాదిక్ పాషా, మొండెద్దుల వెంకటేశ్వర్ల రెడ్డి, బెజ్జంకి కనకాచారి, కుందూరి పెద్దిరెడ్డి, బొల్లు రవి, గుల్ మహమ్మద్, అనిత తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు లబ్దిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## ల్యాబ్ ప్రారంభోత్సవం కలెక్టర్

చింతకాని, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :
దళితబంధు లబ్దిదారులు ఆర్థికంగాఅభివృద్ది చెందాలని కలెక్టర్ విపి గౌతమ్ బుధవారం పేర్కొన్నారు. ఈ నేరడ గ్రామానికి చెందిన గుండెపోగు నరేష్‌కి దళిత బంధు ద్వారా మంజూరైన ల్యాబ్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ చింతకాని మండలంలో మంజూరైన ప్రతి లబ్దిదారుడు ఆర్థికంగా అభివృద్ది చెందుతూ లక్షాధికారుల నుంచి కోటీశ్వరులు



అవ్వాలనేదే ప్రభుత్వం ఉద్దేశంగా భావిస్తున్నామన్నారు. ఇప్పటికే మండలంలో 1500మందికి పూర్తి స్థాయిలో యూనిట్లు అందజేశామని, ఇంకా 3600 మందికి వారి యొక్క అకౌంట్‌లో రూ. 10లక్షల చొప్పున జమ చేశామన్నారు. వారు ఎంచుకున్న యూనిట్లను దళిత బంధు యూనిట్లు మంజూరు చేస్తామన్నారు. మొదటి విడతగా రూ. 120కోట్లు, 2వ విడతగా రూ. 246కోట్లు మంజూరు చేసి మండలంలో ప్రతి ఒక్క లబ్దిదారుడికి దళిత బందు అందజేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు.. ఈ కార్యక్రమంలో నేరేడ గ్రామ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు, డీఎస్పీ పార్టీ జిల్లా నాయకులు కర్రి కృష్ణ, గుండ్ల రవికుమార్ పాల్గొన్నారు.




## ఎంబీబీఎస్ అర్హత సాధించిన తోటపల్లి రమ్య

బోనకల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :




రాయన్నపేట గ్రామానికి చెందిన తోటపల్లి రమ్య 2022 నీట్ పరీక్షల్లో 464మార్కులు సాధించి ఎంబీబీఎస్‌కి అర్హత సాధించింది. రమ్య ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు ప్రాథమిక పాఠశాల రాయన్నపేట స్కూల్లో చదివినది. మొదట నుంచి కూడా క్లాసులో ఫస్ట్ క్లాస్ ముందుండేది. అటు తర్వాత అల్లపాడు గ్రామంలో కూరాకుల వెంకయ్య మెమోరియల్ (ఎవిఎస్) జడ్పీఎస్ స్కూల్‌లో 10వ తరగతి వరకు చదివింది. 10వ తరగతిలో 9.2మార్కులు సాధించింది. తర్వాత టీఎస్ఆర్‌జేసి వైరాలో ఇంటర్మీడియట్ చదివింది. ఇంటర్మీడియట్‌లో 872మార్కులు సాధించింది. 2022లో ఎంబీబీఎస్ సీటు అర్హత సాధించింది. రమ్య తండ్రి తిరుపతిరావు,ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో సీనియర్ నాయకుడిగా పనిచేసూనత ఒక రిపోర్టర్‌గా కొనసాగుతూ తమ బిడ్డను ప్రోత్సహిస్తూ ఎంబీబీఎస్ సీట్‌కు అర్హత సాధించేవరకు పట్టుదలతో చదివించారు.

## కిష్టారంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి

సత్తుపల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:



సింగరేణిలో నూతన జీఎం పదవీ బాధ్యతలు స్వీకరించిన జక్కం రమేష్‌ను కిష్టారం సర్పంచ్ రేఖుకా ఈశ్వర్, గ్రామ పెద్దలు ఉడతనేని అప్పారావులు బుధవారం కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అప్పారావు మాట్లాడుతూ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర సమస్యలు జీఎం రమేష్‌కు వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించి కిష్టారం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ది చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడు సత్యనారాయణ, శేఖర్ తదితరులు ఉన్నారు.

## జాతీయ భాష హిందీని ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి

కామేపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:
జాతీయ భాష హిందీని ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఉమాశంకర్ కోరారు. హిందీ భాషలో మాట్లాడడం గర్వంగా భావించాలని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో బుధవారం మాట్లాడుతూ మాతృభాషతో పాటు త్రిభాషా సూత్రానికి కట్టుబడి విద్యార్థులు జాతీయ భాషమైన హిందీ తప్పకుండా నేర్చుకోవాలని తద్వారా దేశానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలిని విద్యార్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్. సీతారామిరెడ్డి, జి. శ్రీకాంత్, టి. ప్రమీలకుమారి, ఎం. రమణ, బి. హన్మంతు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నుంచి కాపాడుకోవాలి

కూసుమంచి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త
కూసుమంచి వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది నాయకన్‌గూడెం గ్రామంలో గురుకుల పాఠశాల, బీసీ బాయ్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు (నులి పురుగుల నిర్మూలనా కార్యక్రమం) గురించి అవగాహన కల్పించారు. బాల బాలికలు శుభ్రంగా లేని తినుబండారాలు, పండ్లు, కాయగూరలు తినడం ద్వారా నులిపురుగులు శరీరంలోకి ప్రవేశించి చిన్న ప్రేవుల్లో నివాసం ఏర్పరచుకొని అక్కడే గుడ్లని పెట్టి పిల్లలు తిన్న బలమైన ఆహారాన్ని అవే తినడం ద్వారా అనారోగ్యవంతుడిగా చేస్తాయన్నారు. తద్వారా పిల్లలకు రక్తహీనత వచ్చి, నీరసంగా ఉండి చదువులో వెనుకబడిపోతాడని తెలిపారు. ఈ మాత్రలను గురువారం అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సులోపు పిల్లలందరికీ వైద్య సిబ్బంది ద్వారా అందిస్తామన్నారు. విద్యార్థులందరూ ఆహారం తీసుకున్న తర్వాత అల్బెండజోల్ 400 ఎం.జి మాత్రలు చప్పరించి నమిలి మింగాలని తెలిపారు. విద్యార్థుల చేత హ్యాండ్‌వాష్ టెక్నిక్ ద్వారా చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్. ఒ. వలియుద్దీన్, సూపర్‌వైజర్ జ్యోతి, మహిళా ఆరోగ్య కార్యకర్తలు రాణి, ఉపేందర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలేరులో ఫిషరీస్ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు

కూసుమంచి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త
పాలేరులో ఎన్నో సంవత్సరాలుగా వేచి చూస్తున్న మత్స్య కళాశాల ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి చొరవతో మంజూరయ్యింది. పాలేరు మత్స్య పరిశోధన కేంద్రంలో రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పాటు వేరే రాష్ట్రాల ఔత్సాహిక మత్స్య రైతులు, మత్స్య రంగంలో పరిశ్రమలు ఏర్పాటు చేసుకొనే వారికి ఇక్కడ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. మత్స్య కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కందాళ అక్కడ శిక్షణకు వినియోగిస్తున్న ఇరుకు గదులు, వసతులు సరిగా లేకపోవడంతో శాశ్వత పరిష్కారం దిశగా మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ప్రతిపాదనలు పంపడమే కాకుండా ప్రత్యేక దృష్టి సారించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తెలియపరిచి పాలేరు మత్స్యపరిశోధన కేంద్రం కింద జుజ్జులరావుపేట, రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 365 ప్రభుత్వ భూమిని కేటాయించారు.

## సమస్యల పరిష్కారంలో పీఆర్టీయు ముందంజ



బోనకల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయు ముందంజలో ఉందని ఆ సంఘ జిల్లా అధ్యక్షులు మోత్కూరి మధు బుధవారం తెలిపారు. రావినూతల, చిరునోముల, బోనకల్లు, ముష్టికుంట్ల ఉన్నత పాఠశాలలో సంఘ సభ్యత్వ క్యాంపియన్ నిర్వహించారు. ప్రమోషన్లు, బదిలీలు చేపట్టకపోతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు లేకుండా జిల్లా మండల టీములు పాఠశాలలను విస్తృతంగా తనిఖీ చేయడం వల్ల ఒరిగేదేమీ లేదన్నారు. కస్తూరి పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించటం కోసం తమ సంఘ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారని తెలిపారు. తమ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని ఉపాధ్యాయుల కోసం మాత్రమే పనిచేసే సంఘం అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వరరావు, సుజాత, రవికుమార్, కొనకంచి రామ్మోహన్, బంధం వెంకన్న, కొండలరావు, శ్రీనివాసరావు, సీతారామారావు, రమేష్, శ్రీనివాసరెడ్డి, లింగ తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాటం ఓ మహోత్తర ఘట్టం



బోనకల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :
తెలంగాణ రైతాంగ సాయుద పోరాటం ఓ మహోత్తర ఘట్టమని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు బుధవారం పేర్కొన్నారు. మోటమర్రి, గోవిందాపురం (ఎల్) గ్రామాల్లో రైతాంగ సాయుధ పోరాట యోధులు తమ్మారపు గోవిందు, తమ్మారపు భద్రయ్య, మరీదు హన్మంతు స్తూపాలకు జిల్లా సమితి సభ్యులు మడుపల్లి లక్ష్మణ, మండల సహాయ కార్యదర్శి జక్కుల రామారావులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు తమ్మారపు వెంకటేశ్వర్లు, బుర్రి నాగేశ్వరరావు, మరీదు మల్లయ్య, వంగాల కృష్ణ,మండ కృష్ణారావు, మరీదు నాగేశ్వరరావు, మంద బీరయ్య,రాముల తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థిని అదృశ్యం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :
బూర్గంపహాడ్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ములకలపల్లి మండలానికి చెందిన మీడియం మేఘన అదృశ్యమైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ సంతోష్‌కుమార్ వివరాల ప్రకారం బూర్గంపహాడ్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న చలమన్ననగర్‌కు చెందిన మీడియం మేఘన అనే విద్యార్థిని బుధవారం ఉదయం 8 గంటల నుండి కనిపించడం లేదని పాఠశాల హెడ్ మాస్టర్ పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన ఎస్ఐ సంతోష్‌కుమార్ ఈ పాప ఆచూకీ తెలిసినవారు వెంటనే 94407 95316, 9059694949 ఈ నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## వరలక్ష్మికి ట్రిబుల్ ఐటీ బాసరలో సీటు



బోనకల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :
రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి, ట్రిబుల్ ఐటీ బాసరలో సీటు సాధించిన బానోతు వరలక్ష్మికి హైదరాబాద్ వాస్తవ్యులు డా॥ వైవిడి నాగేశ్వరరావు ఆర్థిక సహకారంతో రూ. 5వేలు బుధవారం విద్యార్థికి పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు మోత్కూరి మధు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యలమదినద వెంకటేశ్వర్లు, వైవి, ఆ పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం శ్రీనివాసరావు అందజేశారు. వరలక్ష్మికి 6సంవత్సరాలకు అయ్యే ఖర్చును వైవిడి నాగేశ్వరరావు ఆర్థిక సహకారంతో అందజేయనున్నట్లు వైవి తెలిపారు. అనంతరం ఆర్థిక సహకారం అందించిన నాగేశ్వరరావు, వైవిలకు వరలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, బేబీ, మండల ఉపాధ్యాయులు రవి, రామ్మోహన్, శ్రీనివాస్, వెంకన్న, సీతారామారావు, లింగా, కెజీబీవీ ఎస్వో కమల వాహిని, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ హిందీ బాష దినోత్సవం

బోనకల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :



రావినూతల ఉన్నత పాఠశాలలో జాతీయ హిందీ దినోత్సవం బుధవారం నిర్వహించారు. హిందీ ఉపాధ్యాయులు ఎండి గౌసుద్దీన్ మాట్లాడుతూ.... దేవనగరి లిపిలో ఉన్న హిందీ భాషను సెప్టెంబర్ 14, 1949న భారతదేశ అధికార భాషగా స్వీకరించారని, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న హిందీని దేశ అధికార భాషగా స్వీకరించినందుకు గుర్తుగా హిందీ దివస్ లేదా హిందీ జాతీయ భాష దినోత్సవాన్ని జరుపుకుంటారని, హిందీ యొక్క ప్రాముఖ్యత విశిష్టతను వివరించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, కవితల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇందిరా జ్యోతి, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు, ఏ శ్రీహరి, ప్రమీల, షర్మిల, కుమారి, పాల్గొన్నారు.

## పోషణ అభియాన్‌పై అవగాహన

బోనకల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :
ఆళ్ళపాడు అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్‌పై ఏఎన్ఎం తిరుపతమ్మ గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆహార నియమాలను తప్పనిసరిగా పాటించి ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాయగూరలు, ఆకుకూరలు గల పోషక పదార్థాలను తినడం ద్వారా తల్లికి, బిడ్డ సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందన్నారు. బరువు, బీపీలను చెకప్ చేసి కావాల్సిన మందులను అందజేశారు.




## అంగన్‌వాడీ కేంద్రానికి టీవి వితరణ

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెం మండలంలోని 3వ అంగన్‌వాడీ కేంద్రానికి ఎన్నారై ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీవి వితరణ. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథిగా ఎంపిపీ రేగా కాళిక హజరై ప్రారంబోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ, స్థానిక సర్పంచ్ ఎంపీడీవో శ్రీను, సీడీపీవో, సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోషణపక్షం వారోత్సవాలు

కరకగూడెం,ప్రభాతవార్త:



మండల పరిదిలోని బట్టుపల్లి రైతు వేదికలో మణుగూరు ప్రాజెక్ట ఐసిడిఎస్ సీడీపీవో జయలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ పోషణపక్షం వారోత్సవాలలో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన, విద్యార్ధులకు అక్షరాభ్యాసం, గర్బిణీలకు శ్రీమంతాలు, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ రేగా కాళిక, ఎంపిటిసి శైలజ, సర్పంచ్ శ్రీవాణి సుపర్‌వైజర్ భద్రమ్మ, అంగన్‌వాడీ టీచర్స్ భవాని, నాగరత్నం, స్వరూప, పద్మ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## 27వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



బూర్గం పహాడ్ మండల ంలోని గోదావరి వరద బాధిత గ్రామాలను పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ అండ్ ఆర్ పరిహారం అందించాలని లేదా పోలవరం ప్రాజెక్ట నిర్మాణాన్ని నిలిపివేయాలని సాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు నేటికీ 27వ రోజుకు చేరుకున్నాయి. బుధవారం దీక్షలో కూర్చున్న వారి మేస్త్రి వెంకటేశ్వర్లు, రాయి జగదీష్, టైలర్ సత్యం, మాడిశెట్టి రాజు, సత్యనారాయణ చారి, ట్రైలర్ మైబు, శ్రీను, మాడిశెట్టి లక్ష్మణ్, రాయల వెంకటేశ్వర్లు, మాడిశెట్టి రాము తదితరులు. వీరికి మాజీ సర్పంచ్ జక్కం సుబ్రహ్మణ్యం పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. అనంతరం వీరు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ముందు బూర్గంపహాడ్‌పై గోదావరి వరద తీవ్రత ఇంతగా ఉండేది కాదని గోదావరి వచ్చిన తర్వాత 24 గంటల్లోనే యధా స్థానానికి వెళ్ళేదని ఇప్పుడు పరిస్థితి వేరుగా ఉన్నదని అనగా ఇప్పుడు వరద తీవ్రత తగ్గడానికి నాలుగైదు రోజులు పడుతున్నాదనితన అనుభవాన్ని వివరించారు. బూర్గంపహాడ్‌కు కరకట్ట శాశ్వత పరిష్కారం కాదని ఆర్ అండ్ అర్ ప్యాకేజీ ద్వారా మాత్రమే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని తన మనసులోని మాట తెలియజేశారు.

# జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**-ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

కొత్తగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలు కొత్తగూడెం నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా నిర్వహించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఈ మేకు బుదవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



క్యాబినెట్ నిర్ణయాలకు అనుగుణంగా మూడు రోజుల కార్యక్రమాలకు కావాల్సిన ఏర్పాట్లు వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే అదికారులను ఆదేశించారు. కొత్తగూడెం ఆర్డివో, జడ్పీవైస్‌చైర్మన్, జడ్పీటీసీలు, కొత్తగూడెం డీఎస్పీ, కొత్తగూడెం సీఐలు, ఎస్సైలు, ట్రాఫిక్ ఎస్సైలు, పాల్వంచ సీఐ, ఎస్సైలు, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమీషనర్లు, ఎండీవోలు, పంచాయతీరాజ్ డీఈలు, ఏఈలు, ఎంపీపీలు, మున్సిపల్ వైస్ చైర్మన్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీల సెక్రటరిలు, మార్కెట్ కమిటీ చైర్మన్, సొసైటీ చైర్మన్, అన్ని శాఖల సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# వజ్రోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఎమ్మెల్యే సండ్ర సమీక్ష

**16న 15 వేల మందితో భారీ ర్యాలీ, బహిరంగ సభ**

సత్తుపల్లి,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 16,17, 18వ తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన జాతీయ సమైఖ్య వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని అధికారులు, ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం

ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరంలో అడుగిడిన సందర్భంగా ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గం మరియు మండలాల్లో వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించడం జరిగింది. దీనిలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో 16వ తేదీన పెద్ద ఎత్తున 15 వేలమందితో భారీ ర్యాలీతో పాటు బహిరంగ సభ నిర్వహించ తలపెట్టామన్నారు. ఈ ర్యాలీలో ప్రతి మండలం



నుంచి 3వేల మందికి తగ్గకుండా ఐదు మండలాల నుంచి 15 వేలమందిని సత్తుపల్లికి తరలించాల్సిందిగా ఆయా మండల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఆయన సూచించారు. ఆయా మండలాల నుంచి నియోజకవర్గ కేంద్రానికి రావడానికి బస్సులు, వాహనాల ద్వారా సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాల వేదిక వద్దకు అందరూ చేరుకుంటే అక్కడి నుంచి భారీ ర్యాలీని పట్టణంలో నిర్వహించ తలపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ ర్యాలీకి మండలంలోని స్వచ్ఛంధ సంస్థలు, ప్రజా ప్రతినిధులు, ప్రైవేటు విద్యా సంస్థలు, రాజకీయాలకు అతీయుతంగా అన్ని వర్గాలకు చెందిన వారు ఈ వజ్రోత్సవ వేడుకలలో పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ, ఏసీపీ ఎన్. వెంకటేష్, సత్తుపల్లి సీఐ టి. కరుణాకర్, రూరల్ సీఐ సీహెచ్. అనూక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలారాణి, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, కొత్తూరు సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, అద్దంకి అనీల్, ఎం. ప్రవీణ్ కుమార్, షేక్.



చాంద్‌పాషా, అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

భద్రాచలంటౌన్ ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, నియోజకవర్గస్థాయి యువమోర్చా ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో జిల్లా యువమోర్చా నాయకులు ములిశెట్టి నిఖిల్, యువమోర్చా భద్రాచలం మండల అధ్యక్షులు అన్నం హరీష్ అధ్యక్షతన భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజ సత్యవతి పార్టీ జెండాను ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కుంజ సత్యవతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర బలగాలతో కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా నేతృత్వంలో కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రితో నిర్వహిస్తామని



అన్నారు. ఆ ప్రకటన చూసి తెలంగాణ ముఖ్యమంత్రి ఉలికిపడి, తెలంగాణలో కూడా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవం జరుగుతాయని అనటం విడ్డూరంగా ఉంది, ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మిమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని భారతాయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గనికి అనువైన కుంజ ధర్మ, జిల్లా ఉపాధ్యక్షులు క్రాంతి కుమార్, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, భద్రాచలం మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు, మండల ప్రధాన కార్యదర్శిలు చెల్లుబోయిన వెంకన్న, అల్లాడి వెంకటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుల ముత్యాల శ్రీనివాసరావు, కుంజర్ల మక్తేశ్వరరావు, గడ్డం శ్రీహరి, సూరత్ సుదర్శన్, షేర్ శ్రీనివాస్, మండల కార్యదర్శి అన్న సత్యనారాయణ, సీనియర్ నాయకులు పీసీ కేశవ్, ఓబిసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు క్రాంతి బాబు, దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి జయరాజు, చర్ల మండల అధ్యక్షులు నక్క కన్నయ్య, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు తెల్లం శేఖర్, పట్టణ యువమోర్చా నాయకులు అన్నం సాయి లక్ష్మణ్, మణికంఠ, ఫణి, చెల్లుబోయిన వాసు, సాయి, మనోజ్, గిరీష్, మహమ్మద్, ముత్యాల నిఖిల్, సత్య, రమేష్, సూర్య, దుర్గ, పండు, దుమ్ముగూడెం, చర్ల మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధాలకు స్వస్తి చెప్పి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**-సీపీఐ జిల్లా కార్యదర్శి**

**ఎస్కే సాబీర్‌పాషా**



కొత్తగూడెం, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఇచ్చిన హామీల అమలు కోసం నిరసనల గళం విప్పుతున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులపై నిర్భంఆలు ప్రయోగిస్తూ అరెస్టులకు పాల్పడటం సరికాదని, నిరంకుశ విధానాలకు స్వస్తి చెప్పి కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా డిమాండ్ చేశారు. వేతన జీవోలను అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్దీకరించాలని, సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికు సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీచేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 7వ రోజుకు చేరుకుంది. విధులకు స్వస్తి చెప్పిన స్వస్తి చెప్పిన కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. కార్మికుల కొండమ్మ కోరికలు కోరడం లేదని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా సమ్మె విచిన్నకర చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని, ఎంతటి పరిణామాలనైనా ఎదుర్కొనేదుకు సిద్దంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ ధర్నాలో జేఏసీ కన్వీనర్, ఏఐటీయూజీ జిల్లా కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ, సీఐటీయూ నాయకులు ఎర్రగాని కృష్ణయ్య, ఇప్టు నాయకులు పీ.సంతోష్, కందగట్ల సురేందర్, బిఎంఎస్ నాయకులు ఇనుమూరి నాగేశ్వరరావు, హెచ్ఎంఎస్ నాయకులు బి.రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిద సంఘాల నాయకులు ఆంజనేయులు, పిటల రాంచందర్, నిర్మల, మల్లికార్జున్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్రాం కార్డులను పంపిణీ

చుంచుపల్లి ప్రభాతవార్త :



చుంచుపల్లి మండలం గౌతంపూర్ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ పొడియం సుజాత ఆధ్వర్యంలో ఈశ్రాం కార్డులను గ్రామప్రజలకు ఆన్‌లైన్ చేయించి వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్రవంతి, సెక్రటరి షర్మిల, కో.ఆప్షన్ సభ్యులు రాజు, ఈశ్రాం ఆపరేటర్ నాగరాజు,పంచాయతీ గుమస్తా శివ తదితరులు పాల్గొన్నారు.

## పోడు రైతులకు పట్టాలు వెంటనే ఇవ్వాలి

**-పోడు రైతులపై కేసులు వెంటనే ఎత్తి వేయాలి**

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామనాధం**

పినపాక ప్రభాతవార్త :

మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాధం పాల్గొని మాట్లాడుతూ పోడు భూముల సమస్యపై కేసీఆర్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న క్రమంలో పోడు భూముల సాగుదారులపై నమోదైన కేసులను వెంటనే ప్రభుత్వం ఎత్తివేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. జిఓల పేరుతో ఆదివాసీ పోడు భూమీ రైతులను అసెంబ్లీ సాక్షిగా మోసం చేసినారని అన్నారు. గత ఎన్నికల ప్రచారం 2018 సంవత్సరంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి కేసీఆర్ పోడు భూములకు పట్టాలు స్వయంగా ఇప్పిస్తామని ప్రజలకు మాట ఇచ్చారని, ఇప్పటి వరకు ఇచ్చిన హామీ నెరవేర్చలేకపోయారని విమర్శించారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి చిత్తశుద్ధితో పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పూనెం వెంకటేష్, యాలం బుచ్చిబాబు, మదంశెట్టి భాస్కరరావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## మనసున్న మారాజు హెల్త్‌డైరెక్టర్

**-నిరుపేద కుటుంబానికి అండగా**

**నిలిచిన మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మి**

చుంచుపల్లి, ప్రభాతవార్త :





చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీకి పరిధిలో నివాసం ఉంటున్న మాజీ సింగరేణి కార్మికుడు తుంపిరి యోహాను అనారోగ్యంతో గత 10 రోజులుగా సికింద్రాబాద్ సన్‌షైన్ హస్పిటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి 9 గంటలకు అవయవాలు సహకరించకపోవడంతో చనిపోయాడు. అనంతరం మృతదేహాన్ని తీసుకెళ్ళుందుకు కుటుంబసభ్యులు సిద్దపడగా హస్పిటల్ యాజమాన్యం దాదాపు రూ.15లక్షల బిల్లు వేశారు. దిక్కు తోచని స్థితిలో కుటుంబసభ్యులు ఏడుస్తూ ఉండడంతో ఈ నేపథ్యంలో స్థానిర రుద్రంపూర్ వాసి కొత్తగూడెం మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి దృష్టికి ఈ విషాయాన్ని తీసుకెళ్ళగా బుధవారం మధ్యాహ్నం తెలంగాణ హెల్త్ డైరెక్టర్ గడాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్ళి వారి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నారని తెలియజేయా వెంటనే మానవతా దృక్పథంతో హస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి ఎటువంటి రుసుము చెల్లించకుండా పూర్తి ఉచితంగా మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పజెప్పారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మికి తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావకు మృతిని కుటుంసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పేదవారిని వారి ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వారికి ఇంత పెద్ద సహాయం చేసిన మనసున్న మంచి మనిషి ఛైర్పర్సన్ కాపు సీతాలక్ష్మిణి గడల శ్రీనివాస్‌ను పలువురు ప్రశంసించారు.

## డిఎస్‌పిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

పినపాక ప్రభాతవార్త :



మణుగూరు పోలీస్ స్టేషన్‌కు నూతనంగా డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన కెవి రాఘు వేంద్రరావును పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు బుధ వారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాధం, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొరస ఆనంద్, మణుగూరు యువజన నాయకులు తాటి ఆంజనేయులు ఆయనను మర్యాదపూర్యకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువా, కప్పి, పుష్పగుచ్చం అందజేశారు.




## పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలి

పాల్వంచ, ప్రభాతవార్త :



పాల్వంచ పట్టణంలో పారిశుధ్య లోపం వలన ప్రతి కుటుంబంలో డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయని, తక్షణమే పాల్వంచలోని అన్ని వార్డుల్లో మురికి కాలువలు శుభ్రపరిచాలని, బ్లీచింగ్ చల్లాలని, దోమల మందుకొట్టాలని బిజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా అదికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ ఉపాధ్యక్షులు తోకల నర్సాదాసు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు గంధం ప్రసాద్‌గౌడ్, యువమోర్చా జిల్లా ఉప్యాక్షులు మాదారుప లక్ష్మన్, ఎస్కే ఖయ్యూం, పాపావత్, నరేందర్, జట్టి అజయ్, మాలోత్ ప్రదీప్, బియ్యని విజయ్, రాము, నవీన్‌లు పాల్గొన్నారు.

## ప్రకృతి హరిత దీక్ష చేపట్టిన సతీష్ గుండపునేని

కొత్తగూడెంటౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం (టివిపిఎస్) వ్యవస్థాపన అధ్యక్షులు దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ఛైర్మన్ సతీష్ గుండపనేని బుదవారం 11 రోజుల పాటు ప్రతిరోజు ఒక మొక్క నాటే ప్రకృతి హరిత దీక్ష చేపట్టారు. గత 806 రోజులుగా క్రమం తప్పకుండా ప్రతి రోజు మొక్కలు నాటుతున్న ప్రకృతి ప్రేమికుడు, సింగరేణి ఉద్యోగి కొట్టూరు నుర్వీరాజశేఖర్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా డిపిఆర్‌వో శీలం శ్రీనివాస్, సామాజిక సేవకులు మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ టీజీఎస్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, పాల్వంచ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిన్నప్ప, షేక్ దస్తగిరి, లగడపాటి రమేష్‌చంద్ తదితరుల సమక్షంలో ఈ దీక్షను చేపట్టారు. ఇదేవిధంగా త్రపి ఒక్కరు ప్రకృతి హరిత దీక్ష తీసుకుని తమకు వీలైనన్ని మొక్కలు నాటుతూ, ప్రకృతి సేవ చేయాలని ఆకాంక్షించారు.

## లాంఛనంగా విశ్వకర్మ పతాక ఆవిష్కరణ

పాల్వంచ ప్రభాతవార్త :



పాల్వంచ పట్టణం ప్రశాంత్‌నగర్ కాలనీ అనంత భాగ్యనిలయం నందు బుధవారం విశ్వకర్మ యజ్ఞోమ హోత్సవం సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కాపర్తి వెంకటాచారి చేతులమీదుగా విశ్వకర్మ పతాకాన్ని లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టికర్త అయిన విశ్వకర్మ భగవానుడ్ని హిందూ ధర్మాన్ని పాటించే ప్రతి ఒక్కరూ పూజించాలని, అలాగే వారి ఇళ్ళపై విశ్వకర్మ పతాకాన్ని ఎగురవేయాలని కోరారు. విశ్వబ్రాహ్మణ పాల్వంచ పట్టణ అధ్యక్షులు మొగిలోజు సీతారామాచారి, జుజ్జూరి ప్రభాకరాచారి, మోతుకూరి రవి, మస్నా శ్రీను, బస్వపాత్రుని తిరుపతిర, బోయినపల్లి చక్రధరచారి, కటుకోజ్వల సత్యనారాయణ, శ్రీపాద సత్యనారాయణ, సుంకర తిరుమల, కాపర్తి స్రవంతి, బండారు రామాచారి, బాజోజు ప్రభాకర్, బాజోజు శ్రవణ్, గంటా సత్యం, కృష్ణదాసు పాల్గొన్నారు.

# మా గోడు ఆలకించేవారెవరు..!!



## కలెక్టర్ సారు కనికరించండి

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుటలో విద్యాలయాలకు ఉన్న స్థానం ఇట్లే చెప్పనక్కరలేదు. అలాంటి విద్యాలయాల ప్రస్థావనకు వస్తే తెలంగాణ రాష్ట్రం సాధించు కున్నాక అనేక గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, మైనార్టీ సొసైటీల పాఠశాలలు అనేకరకాలుగా అభివద్ధి చెందుతూ వస్తున్నాయి. కాని కొన్ని విద్యాలయాలకు పూర్తిస్థాయి వసతులు లేకపోవడం, మరికొన్ని విద్యాలయాలు మురికి కూపాలుగా ఉన్న ప్రాంతాలలో ఉండటం గమనార్హం. ఈ కోవకు చెందినదే పట్టణ కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావుపూలే బిసి బాలికల విద్యాలయం మరియు కళాశాల. పాఠశాలకు పూర్తిస్థాయి భవనం లేకపోవడంతో కొంతకాలం పాత రెయిన్‌బో పాఠశాలలోను, మరి కొంత కాలం గుడ్‌న్యూస్ స్కూల్ పాఠశాలలోను నిర్వహిం చారు. ప్రస్తుతం పెరుగుతున్న విద్యా ర్థుల సంఖ్యను, తరగతుల, విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మెయిన్‌రోడ్‌లోని ఓ ప్రైవేట్ భవనాన్ని అద్దెకు తీసుకొని పాఠశాల నిర్వహణ కొనసాగిస్తున్నారు. పాఠశాలకు భవనాన్ని అద్దెకు తీసుకున ్న నాటినుండి భవనానికి సంబందించిన అన్ని విషయాలలో ఒకపక్క సర్పంచ్ మరోపక్క అధికార యంత్రాంగం ఇంకోపక్క అనుమతుల యంత్రాంగం విష యంలో ఏదో తెలియని తాత్సా రం.. ఎక్కడో ముడి పడని సమాదానం ఇప్పుడు ఆ పాఠశాల విద్యార్థులకు శాపంగా మారింది. గత కొంతకాలంగా పాఠశాల ప్రాంగణానికి సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశమంతా పాఠశాలలో వాడబడిన నీటితో నిండి మురికికూపంలా దర్శనమివ్వడం మరోపక్క దుర్గంధంతో కూడిన వాతావరణాన్ని వెదజల్లుతూ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపే ప్రమాదం ఉంది. వాస్తవానికి ఉండవ లసిన విద్యార్థులకంటే ఎక్కువ విద్యార్థులు ఉండటంతో అక్కడ భవన



యజమా ని ఏర్పాటు చేసిన సెప్టిక్‌ట్యాంక్ నిండిపోయి ఆ వ్యర్థాలన్నీ నీటిరూపంలో బయటకు వచ్చి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. అక్కడే పందులు స్వైర విహారం చేయడం ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో సీజనల్ వ్యాధులు ప్రబలు తున్న తరుణంలో అక్కడున్న పరి స్థితులలో విద్యా ర్థులు తరగతుల నిర్వహణపై సైతం మొగు చూపేందుకు అనాశక్తి కనబరుస్తున్న దుర్గంధ దుస్తితి. ఈ పరిస్థితులను పలు మార్లు పంచాయతీ, మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనించాల్సి న విషయం. ఈ విషయంపై ఇక ్కడున్న విద్యార్థులతో పాటు చుట్టుపక్కల నివాస ప్రాంతాల ప్రజలు కూడా భరించలేక పంచాయతీ యంత్రాంగానికి సమాచారం ఇవ్వడం మరియు భవన యజమానికి ఫిర్యాదు



చేయడం కూడా జరిగింది. అయినప్పటికి ఎలాంటి స్పందన లేదు.

**భవనానికి అనుమతులు ఉన్నాయా.?**

అసలు ఈ పాఠశాల నిర్వహింపబడుతున్న అద్దె భవన నిర్మాణానికి అధికార యంత్రాంగ పరంగా మరియు పంచాయతీ పరంగా పూర్తిస్థాయి అనుమతులు ఉన్నా యా అన్న ప్రశ్న మరొకమారు తలెత్తనుంది. ఈ విష యాన్ని ఎందుకు ప్రస్తావించాల్సి వచ్చిందంటే ఇక్కడున్న పరిస్థితులపై పాలకవర్గాన్ని ప్రశ్నించగా అసలు ఆ భవనానికి అనుమతులు లేవని పలుమార్లు నోటీస్‌లు కూడా అంటించామని అయినప్పటికి భవన యజమాని నుండి ఎలాంటి స్పందన కరువైందని అనుమతులు లేని భవన నిర్మాణ ప్రాంతంలో తాము ఎలాంటి పారిశుద్ధ్య పనులు చేపట్టబోమని పాలకవర్గం చెప్పడం ఈ భవన అనుమతులను మరొకసారి ప్రశ్నించేలా చేస్తున్నాయి. భవన యజమాని మాత్రం ఎప్పటి కప్పుడు తమకు అనుమతులు ఉన్నాయని దాటవేసుకొని రావడం విశేషం.

**కలెక్టర్‌సారు కనికరించండి:**

ఇక్కడున్న పరిస్థితులపై విద్యార్థులు పడే ఇబ్బందులపై మండల యంత్రాంగానికి అదే విధంగా పాఠశాలల ఉన్నత స్థాయి అదికారులకు పలుమార్లు నివేదికలు అందించామని అధికారులు దీనిపై చర్యలు తీసుకోవడంలో అలసత్వం ఎందుకు వహిస్తున్నారో అర్థం కావడం లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై కలెక్టర్ సారు స్పందించి విద్యార్థుల దుస్తితి అర్థంచేసుకొని సమస్యను పరిష్కరిస్తారని కోరుకుంటున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

---

## పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో..

# ప్రభుత్వ లక్ష్యం నెరవేరేనా...?

**అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామ పంచాయతీలు**

**ఇష్టానుసారం కొలువులు చేస్తున్న కార్యదర్శులు**

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. ప్రభు త్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల అభివృద్ధికి పాటు పడుతుంటే పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యానికి గ్రామాల అభివృద్ధి కుంటుపడు తుంది. మండలంలోని రఘు నాధపాలెం, మేకలతండా, వేదుళ్ళచెరువు, కేశవా పురం గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ఇష్టాను సారం గ్రామ పంచాయతీలకు వస్తూ ప్రభుత్వ లక్ష్యాలను నీరుగారుస్తున్నారు. గ్రామాల ప్రజలు ఉదయం 11గంటల వరకు పంచాయతీ కార్య దర్శి రాకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడు తున్నారు. గ్రామాలలో కనీసం కార్యదర్శులు తడి చెత్త, పొడి చెత్త కోసం ట్రాక్టర్ వారాల తర బడి ఊళ్ళో తిరగడమే మానేసింది. గ్రామాల్లో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతు న్నా రు. దోమల నివారణకు దోమల మందు వీధుల్లో ఫాగింగ్ చేయట్లేదని ప్రజలు ఆరోపి స్తున్నారు. దీనంతటికి కార్యదర్శులు సమయ పాలన కొంత విదులకు వస్తున్న మండల అధికా రులు పర్యవేక్షణ లేకపోవడం వారు చూసి చూడ నట్లు వదిలేయటం వలన ఇష్టానుసారం విధు లకు వస్తున్నారు. ప్రభుత్వం మారుమూల ప్రాం తాల ను తండాలను జనాభా ప్రాతిపధికన మేజర్ గ్రామ పంచాయతీల నుంచి గ్రామ పంచా యతీలుగా మార్చి ప్రతి గ్రామ పంచాయతీకి కార్యదర్శిని నియమించి గ్రామాల అభివృద్ధికి కుంటుపడుతుంద.ఇ కొన్ని గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ సర్పంచ్ వృద్ధులు కావడంతో పంచాయతీ కార్యదర్శులు సర్పంచులకు తెలియ కుండానే గ్రామపం చాయ తీల పాలకమండలి తీర్మానం లేకుండానే బిల్లులు డ్రా చేస్తున్నారనీ ప్రజలు ఆరోపి స్తున్నా రు. ఇంత జరుగుతున్నా మండల అధికా రులు కార్య దర్శులపై చర్యలు తీసుకో కుండా కార్యదర్శులను సమర్ధించు కుంటూ వస్తు న్నారు. ఇప్ప టికైనా జిల్లా కలెక్టర్ ఉన్న తాధికారులు స్పం దిం చి సమయపాలన పాటిం చని పంచాయ తీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

---

## నేటి నుంచి సింగరేణిలో వార్షిక క్రీడా పోటీలు : జీఎం

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఇలెలనందు ఏరియా ఆధ్వర్యంలో 2022-23 సంవత్సరానికి గాను డిపార్ట్ మెంటల్ క్రీడలను గురువారం నుంచి జేకే కాలనీలోని సింగరేణి పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు జీఎం ఎం.షాలేమురాజు తెలిపారు. గనులు, విభాగాలలోని క్రీడాకారులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు. క్రీడా పోటీల వివరాలు ఇలా ఉన్నాయి. 15న జేకే కాలనీలోని సింగరేణి క్రీడా మైదానంలో చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలు ఉంటాయని, 16న సీఈఆర్ క్లబ్‌లో కల్చరల్, వైసీవోఏ క్లబ్‌లో లాన్ టెన్నిస్, 16న వైసీవోఏ క్లబ్ షెటిల్ బ్యాడ్మింటన్, 17న లాన్ టెన్నిస్ వైసీవోఏ క్లబ్‌లో, ఫుట్‌బాల్ రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో, 23న అథ్లెటిక్స్, త్రో బాల్ (ఉమెన్స్)కు, 24న హాకీ, అక్టోబర్ 8న వాలీబాల్, 9న క్రికెట్, 16న బాల్ బ్యాడ్మింటన్, 17న కబడ్డీ పోటీలు రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో నిర్వహిస్తారని జీఎం తెలిపారు.

## ఇల్లెందులో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ మూసివేత

**- జిల్లా కలెక్టర్ ఆదేశంతో తనిఖీ**




**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ఇల్లెందు పట్టణంలోని జగదాంబ సెంటర్లో అర్హతకు మించి వైద్య చేస్తున్నారన్న సమాచారంతో అక్షయ ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను బుధవారం జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ చేతన్ బృందం నోటీసు ఇచ్చి మూసివేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాలతో ఆ ఆస్పత్రిని మూసేశారు. ఇల్లెందు తహసిల్దార్ కృష్ణవేణి ఆదేశంతో రెవిన్యూ ఇన్స్‌స్పెక్టర్ సమక్షంలో తాళాలు వేసి మూసివేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారులు మాట్లాడుతూ ఎవరైనా అర్హతకు మించి వైద్యం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి.చేతన్, వైద్యాధికారి డాక్టర్ కె.సంధ్యారాణి, డిప్యూటీ డిమో ఎండి ఫైజ్‌మొయిద్దీన్, ఆర్‌బీఎస్‌కె డాక్టర్ సుందర్, హెల్త్ ఎడ్యూకేటర్ టి.విజయ్‌కుమార్, వి.రమణారెడ్డి, ఆర్ఐ పాల్గొన్నారు.

---

# పొంచి ఉన్న ప్రమాదం

**-ఆదమరిస్తే పక్కనే స్మశాన వాటికలో అంత్యక్రియలు**

**చంద్రుగొండ ప్రభాతవార్త:**

చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గ్రామ పంచాయతీలో ఉన్న స్మశాన వాటిక వద్ద గానుగ పాడు వెళ్ళే రోడ్డు ప్రక్కనే భూమికి అతి తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చూసిన ప్రజలు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతోందో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గ్రామ పంచాయతీ స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన నర్సరీలో పనిచేసే అందుకు, డంపింగ్ షెడ్‌లో పనిచేస్తూ నిత్యం మనుషులు సంచరిస్తూ ఉంటారు. గానుగపాడు వెళ్ళే ప్రజలు రోడ్డు



వెంట రాత్రి, పగలు అనే తేడా లేకుండా వస్తూ పోతూ ఉంటారు. ప్రమాద భరితంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్‌కు రక్షణ చర్యలు కూడా లేకపోవడంతో ప్రజలు ఆదమరిసి అటు వైపు వెళ్తే అంతే సంగతులు పక్కనే ఉన్న స్మశాన వాటికలో అంత్యక్రియలు జరుగుతాయని ప్రజలు భయపడుతున్నారు. పశువులు సైతం ప్రమాద బారిన పడే అవకాశం ఉంది కావున గ్రామా పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక చొరవ తీసుకొని విద్యుత్ అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ను ఎత్తు లేపడంమా లేక చుట్టూ రక్షణ చర్యలు చేపట్టడం చెయ్యకపోతే ప్రజలు ప్రమాద బారిన పడతామని భయపడుతున్నారు.

చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకునే కంటే అధికారులు ప్రమాదం జరగకముందే రక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామాస్తులు కోరుచున్నారు.

# దళితబంధుతో ఆర్థికాభివృద్ధి సాధించాలి





## జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

దళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవరం కలెక్టర్ స్థానిక వెంకటగిరి క్రాస్‌రోడ్డు వద్ద దళితబంధు లబ్ధి దారుడు జి.నరేష్ పథక లబ్ధితో ఏర్పాటు చేసిన డయాగ్నొస్టిక్ ల్యాబ్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పథక లబ్ధిదారునితో ల్యాబ్ నిర్వ హణ, ఏఏ పరీక్షలు అందుబాటులో ఉన్న విష యమై అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్‌లో అన్ని రకాల పరీక్షలు చేపట్టనున్నట్లు నరేష్ కలెక్టర్‌కు తెలిపారు. సెల్ కౌంటర్, సెమి అనలైజర్, సెన్సార్ ఎలక్ట్రోలైటర్ తదితర పరికరాలు ఉన్నా యని కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వం కల్పిం చిన మంచి అవకాశమని, మంచిగా నిర్వహిం చుకుంటూ ఆర్థికంగా స్థిరపడాలని సూచించారు.

# నేడు ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పొంగులేటి పర్యటన

ప్రభాతవార్త ఖమ్మం సెప్టెంబర్ 14



తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెంలో ఉదయం 11.30 గంటలకు కొల్లు పకీరారెడ్డి దశదిన కర్మలో పాల్గొటారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం మూడు గంటలకు భద్రాచలంలో మాజీ ఎమ్మెల్యే భీమపాక భూపతిరావు చనిపోయినందున వారి కుటుంబాన్ని పరామర్శిస్తారు. అలాగే సాయంత్రం నాలుగున్నర గంటలకు కొత్తగూడెంలోని సీతారాంపురంలో ఎంపీటీసీ రుక్మిణి కుటుంబాన్ని, ప్రేమ్‌కుమార్ కుటుంబాన్ని పరామర్శించనున్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల హాజరై పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రెజోనెన్స్ విద్యార్ధులకు కలెక్టర్ అభినందన



ఖమ్మంవిద్యావిభాగం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

ఇటీవల ప్రకటించిన ఐఐటి ఫలితాల్లో సీట్లు సాధించిన రెజోనెన్స్ విద్యార్ధులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి ప్రయత్నంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచి దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఐఐటిలలో సీట్లు సాధించిన విద్యార్థులను ఆయన అభినందిస్తూ వారు భావి జీవితంలో మరింత కష్టపడి చదివి ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఐఐటిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు బి.మహేంద్ర 108, జె.సాయికుమార్ 558, ఊహ 626, రుత్విక 670, బి.శిషిరో 758, జి.ప్రణయ్ 773, సాహిత్య 1096లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అధ్యాపక బృందమే యాజమాన్యంగా ఉండి చక్కటి విద్యను అందిస్తున్న కళాశాల యాజమాన్యానికి కలెక్టర్ గౌతమ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశ్వాల డైరెక్టర్స్ ఆర్.వి.నాగేంద్రకుమార్, శ్రీధర్‌లు మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో సైతం అద్భుత ఫలితాలు సాధించామని తెలియజేస్తూ కేవలం స్కూల్ స్థాయిలో ఐఐటి ఫౌండేషన్ ఉన్న విద్యార్థులతోనే కాకుండా ప్రభుత్వ పాఠశాల నుండి వచ్చిన డీఆర్‌డిఏ విద్యార్థులతో సైతం ఐఐటిలో ఉత్తమ ర్యాంకులు సాధించామన్నారు. ఇంతటి ఘన విజయం సాధించటానికి పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, బోధనానుభవం కలిగిన మేనేజ్‌మెంట్ ఈ విజయానికి కారణమని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, సోషల్‌వెల్ఫేర్ డీడీ సత్యనారాయణ, కళాశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు, ప్రిన్సిపల్స్ సతీష్; ఎం.భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా పువ్వాడ నాగేశ్వరావు జన్మదిన వేడుకలు

## ఉచితంగా 84 మందికి కృత్రిమ పాదాలు పంపిణీ

## పువ్వాడ ఫౌండేషన్ ద్వారా విరాళం

ప్రభావార్త ఖమ్మం సెప్టెంబర్ 14



ఖమ్మం ఎన్నెస్పీ రోటరీ లింబ్ సెంటర్‌లో బుధవారం మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు 84వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 84 మంది దివ్యాంగులకు జైపూర్ పరిజ్ఞానంతో చేయించిన కృత్రిమ పాదాలను, చిన్నారులకు సైకిల్స్‌ను, మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే 3,36,000 రూపాయల చెక్కును విరాళంగా పువ్వాడ ఫౌండేషన్ ద్వారా అందజేశారు. అనంతరం రోటరీ క్లబ్ నిర్వాహకులు మాట్లాడుతూ మానవజాతి పరిణామ క్రమంలో మనిషిని మనిషిగా తీర్చిదిద్దిన జీవన వేదమే సహానుభూతి అని అ సహానుభూతి ఆధారంగానే ఎదుటి మనిషి యొక్క శారీరక, మానసిక, ఆర్థిక సామాజిక బాధలను అర్థం చేసుకుంటుందని, బాధాతప్తద్రష్టులైన దివ్యాంగులకు చేయూత నివ్వడానికి ముందుకు వచ్చినందుకు పువ్వాడ ఫౌండేషన్ కుటుంబ సభ్యులకు రోటరీ లింబ్ సెంటర్ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా అంచెలంచెలుగా రాజకీయ భావజాలాలకు అతీతంగా లక్షలాది మందికి చేరువ కావటానికి మీ విధి విధానాల రూపకల్పనే సమసమాజం కోసం అన్ని వర్గాలతో సాన్నిహిత్యంగా మెలిగి ప్రతి వారికి పువ్వాడ నా మనిషి అన్నంతగా చేరువైనారని అన్నారు. విద్య, ఆరోగ్య, సామాజిక అవసరాలను సహానుభూతితో తీర్చి ప్రజలకు ఆసరాగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా పువ్వాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ రోటరీ ట్రస్ట్ ఆర్టిఫిషియల్ లింబ్ సెంటర్‌కు వెన్నుదన్నుగా ఉంటూ పువ్వాడ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి నిర్వాహకులు పువ్వాడ నాగేశ్వరరావు దంపతు లను ఘనంగా శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఛైర్మన్ పి.డి.జి.మల్లాది వాసుదేవ్, అధ్యక్షులు వల్లభనేని రామారావు, కార్యదర్శి దొడ్డపనేని సాంబశివరావు, పసుమర్తి రంగారావు, ఎస్‌కె.అక్బర్‌పాషా, కాళ్ల పాపారావు, మేకల బిక్షమయ్య, తవిడిశెట్టి హన్మంతరావు, 53వ డివిజన్ కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# నేడు ఖమ్మంకు కూనంనేని

ఖమ్మం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని సాంబశివరావు ఎన్నికై తొలిసారిగా ఖమ్మం జిల్లాకు వస్తున్న సందర్భంగా భారీగా స్వాగతం పలికేందుకు సిపిఐ జిల్లా సమితి అన్ని ఏర్పాట్లు చేసినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. ఖమ్మంరూరల్ మండలం వరంగల్‌క్రాస్‌రోడ్డు వద్ద కూనంనేనికి స్వాగతం పలికి అక్కడి నుండి ర్యాలీగా పాతబస్టాండ్ వద్ద గల గిరిప్రసాద్ విగ్రహం వద్దకు చేరుకోనున్నట్లు ప్రసాద్ తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి నల్లమల గిరిప్రసాద్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ర్యాలీ బైపాస్ రోడ్డులోని కృష్ణా ఫంక్షన్‌హాల్‌కు చేరుకుంటుందని ఆయన తెలిపారు. కృష్ణా ఫంక్షన్‌హాల్‌లో ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రసాద్ తెలిపారు. ఈ అభినందన సభలో సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు, వివిధ ప్రజా సంఘాల నేతలు, పురప్రముఖులు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని, అభినందన సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# రెజోనెన్స్‌లో హింధీ భాషాదినోత్సవం

ఖమ్మంవిద్యావిభాగం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

స్థానిక రెజొనెన్స్ స్కూల్‌లో బుధవారం జాతీయ హిందీ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ ప్రతి సంత్సరం సెప్టెంబర్ 14న జాతీయ హిందీ భాషా దినోత్సవం జరుపుకుంటామని, భారత స్వాతంత్ర్యోద్యమంలో అఖిలభారతాన్ని చైతన్యం చేసి ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహదపడిందని, స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలో రాజ్యాంగ రచనకు దేవనాగర లిపిలో రాయబడిన హిందీభాషను అధికారిక భాషలలో ఒకటిగా తీర్మానించారని దీనికోసం బీహార్ రాజేంద్రసింహ లాంటి వారు అలుపెరుగని పోరాటం చేశారన్నారు. వారి జన్మదినమైన సెప్టెంబర్ 14ను 1949 నుండి హిందీని జాతీయ అధికార భాషా దినోత్సవంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. దేశంలో హిందీ భాష మాట్లాడే వారు అధికంగా ఉండటం దేశంలో ఎక్కడ జీవించాలన్నా హిందీ భాష మనకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా అన్విత పాల్గొని మాట్లాడుతూ హింధీ భాష దేశభాషలలో అతిపురాతనమైన, సుందరమైన భాష అని, దేశంలోని అన్ని ప్రాంతాల్లోని ప్రజల మనోభావాలను పంచుకుంటూ అందరినీ ఏకం చేయగల భాషగా హిందీ భాష ఉంటుందని అంత ప్రాధాన్యత ఉన్న హిందీ భాషను అందరూ సగర్వంగా నేర్చుకొని దేశ సమగ్రాభివృద్ధికి పాటుపడాలని తెలుపుతూ అందరికీ హిందీ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. హింధీ భాషా దినోత్సవం సందర్భంగా స్కూల్ విద్యార్థుల్లో దాగిఉనన అంతర్గత శక్తులను నైపుణ్యాలను వెలికితీయుటకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించి వాటిలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందజేసి వారిలో హింధీ భాష పట్ల, కవుల పట్ల గౌరవాన్ని, ఆసక్తిని పెంపొందింపజేస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపుతూ అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యం. ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటిలో నూతన కోర్సులకు ప్రభుత్వ అనుమతి

ఖమ్మంవిద్యావిభాగం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

స్థానిక ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలకు బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌కు అనుబంధమైన సిఎస్‌ఈ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, బి.టెక్ డేటాసైన్స్(ఏఐ,ఎం.ఎల్,డాటాసైన్స్)అనే కొత్త కోర్సులకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి (జి.ఒ.నెం.170) లభించిందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 21వ శతాబ్దంలో జరుగుతున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ రంగాలకు రాబోయే రోజుల్లో ఉనన డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ కొత్త కోర్సులను ఈ విద్యాసంవత్సరం 2022-23లో ప్రవేశపెట్టడం జరిగిందని, కావున విద్యార్థులందరూ ఈ నెల 28 నుండి జరగబోయే ఎంసెట్-2022 రెండవ ఫేస్ ఆన్‌లైన్ కౌన్సిలింగ్‌నందు ఆప్షన్స్ ఇచ్చి ఈ కొత్త కోర్సులలో చేరే అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.




# ప్రభుత్వ విప్ రేగాను కలిసిన లారీ అసోసియేషన్ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్14:*

ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును బుధవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ చాంబర్‌లో మణుగూరు లారీఓనర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వి.రవి, సరెడ్డి రాఘవరెడ్డిల ఆధ్వర్యంలో అసోసియేషన్ నాయకులు కలిసి లారీలకు బొగ్గు లోడింగ్ పెంచాలని కోరారు. ఆయన వెంటనే స్పందించి సింగరేణి అధికారులతో మాట్లాడి లారీలకు బొగ్గు లోడింగ్ పెంచాలని కోరడంతో సింగరేణి అధికారులు లోడింగ్ పెంచేందుకు హామీనిచ్చినట్లు వారు తెలిపారు. ఈ



కార్యక్రమంలో యేసుబాబు, కనకయ్య, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల భిక్షాటన

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్14:*



సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏరియా కాంట్రాక్టు కార్మికుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. మణుగూరు ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో కాంట్రాక్టు కార్మికులు భిక్షాటన చేశారు. ఈ కార్యక్రమానికి ఏరియా సింగరేణి కార్మిక సంఘాల నాయకులు పలువురు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిడిదొడ్ల నాగేశ్వరరావు, గద్దల నాగేశ్వరరావు, అక్కి నర్సింహారావు, ఉప్పతల నర్సింహారావు, ఎండీ గౌస్, ఎ.మంగీలాల్, వీరభద్రం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించేలా కృషిచేయాలి

**-టీబీజీకేఎస్ బ్రాంచి**

**ఉపాధ్యక్షులకు జేఏసీ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్14:*



సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరుతూ మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావుకు ఏరియా కాంట్రాక్టు కార్మికుల సంఘం జేఏసీ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. మిడిదొడ్ల నాగేశ్వర రావు, గద్దల నాగేశ్వరరావు, అక్కి నర్సింహారావు, ఉప్పతల నర్సిం హారావు, ఎండీ గౌస్, ఎ.మంగీలాల్, వీరభద్రం, సంతోష్ పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్14:*

జాతీయ నులిపురుగుల నిర్మూలణా దినోత్సవంలో భాగంగా మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సిబ్బంది అవగాహనా ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వ రరావు, సూపర్వైజర్లు దయామణి, పుష్పరాణి, జానకీ, రాంప్రసాద్, వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ వైద్యసిబ్బంది

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్14:*



మణుగూరు మండలం వైఎస్సార్ నగర్‌లో బుధవారం రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి గ్రామస్తులు క్షీరాభిషేకం నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వం పోడుభూములకు పట్టాలిచ్చేందుకు జీవో నెంబర్ 140 విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కలగుర శంకర్, వెంకట్రావు, షబాన, రమా, రమేష్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం(స్టోర్స్) చిన్నబస్విరెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్14:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో బుధవారం జీఎం(స్టోర్స్) పి.చిన్నబస్విరెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తొలుత ఏరియాస్టోర్స్‌ను సందర్శించి పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. స్టోర్స్, పర్చేస్ ప్రొసీజర్స్, స్క్రాప్ డిస్పోజల్ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యం లో ఏరియా అధికారులు జీఎం(స్టోర్స్) చిన్నబస్విరెడ్డిని ఘనంగా సన్మానించారు.

## హిందీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్14:*



మణుగూరు ఎక్స్‌లెంట్ హై స్కూల్ నందు హిందీదివాస్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యా యులను పూలమాల, శాలువాలతో ఘన సన్మానించారు. విద్యాసంస్థల చైర్మన్ ఎండీ యూసఫ్ షరీఫ్, డైరెక్టర్ యాకూబ్ షరీఫ్, ఉపాధ్యాయులు సమద్, షన్ను, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు విజయవంతం చేయాలి

**పినపాక టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి**

*మణుగూరు/ పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్14:*



ఈ నెల 16 నుండి 18 వరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లుచేస్తుందని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పినపాక టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి అన్నారు. ఆయన బుధవారం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 16న పినపాక నియోజకవర్గం కేంద్రం మణుగూరు పట్టణంలో 15 వేల మందితో జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ నుంచి 150 మంది ఈ ర్యాలీకి తరలిరావాలన్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఆత్మచైర్మన్ పొనుగోటీ భద్రయ్య, పీఏపీఎస్ అధ్యక్షులు రవివర్మ, బత్తుల వెంకటరెడ్డి, దొడ్డా శ్రీనివాసరెడ్డి, దాట్ల వాసుబాబు, కొండేరు రాము, పొలిశెట్టి సత్తిబాబు,ముక్కు వెంకటేశ్వరరెడ్డి, తిరుపతి, శ్రీరామ్ మూర్తి, శ్రీను, శేఖర్, రజిని, మహేష్, కల్యాణీ, కృష్ణం రాజు, అశోక్ పాల్గొన్నారు.

## నులిపురుగులకు చెక్

**ఒక్క మాత్ర మింగితే చాలు**

**నేడు జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



శరీరంలోని పేగుల్లో చేరిన నులిపురుగులకు 1 అల్‌బెండజోల్ మాత్రతో చెక్ పెట్టవచ్చని మండల వైద్యాధికారి డా,పర్షియా నాయక్ అన్నారు. బుధవారం వైద్యశాలో ఎఎన్ ఎమ్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.పిల్లల్లో ఎక్కువగా నులి పురగులు ఉంటాయి. వీటి వల్ల రక్త హీనత,నీరసం,కడుపులో నొప్పి కలగటమేకాకుండా విద్యార్థులు చదువులోకూడ వెనక బడిపోయే అవకాశం ఉంది.నులి పురుగులను నివారించి ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలలు,కళాశాలల్లో విద్యార్థులకు అల్‌బెండజోల్ మాత్రలు మింగించేందుకు వైద్యాఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు 1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు తప్పని సరిగా వేయించాలని కరకగూడెం వైద్యాధికారి పర్షియానాయక్ తెలిపారు.

# హిందీ భాషపై ప్రతి ఒక్కరూ పట్టుసాధించాలి

**-మార్గదర్శినిలో ఘనంగా హిందీ దినోత్సవం**





**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
భారత దేశ అధికార భాషగా విరాజిల్లుతున్న హిందీ భాషపై ప్రతి ఒక్కరూ పట్టుసాంచాలని మార్గదర్శిని గ్రూప్ఆఫ్ స్కూల్ డైరక్టర్లు యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణలు అన్నారు. బుధవారం హిందీ దినోత్సవంను పురస్కరించుకుని పాఠశాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయులను పుష్పగుచ్ఛం, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ను కట్చేసి విద్యార్థులందిరికీ హిందీ దినోత్సవం శుభాకాంక్షలను తెలియజేశారు. స్వాతంత్ర్యోద్యమంలో అందరినీ ఎకతాటిపై నడిపిన భాష హిందీ అన్నారు. దేశ ప్రజలందరూ సులువుగా అర్థం చేసుకోవడంతో పాటు మాట్లాడగలిగే భాష కేవలం హిందీ అని 14 సెప్టెంబర్ 1949లో హిందీని అధికార భాషగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. హిందీ భాషపై పట్టుసాధిస్తే దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా ఉద్యోగావకాశాలు, వ్యాపారాలు సులువుగా చేసుకోవచ్చని స్పష్టం చేశారు. హిందీ భాషను నేర్చుకోవడం ఎంతో సులువని విద్యార్థులు ఆ దిశగా శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి హిందీ భాషపై పట్టు సాధించేలా సాధన చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు ఆవుల భాస్కర్రావు, భగవాన్దాస్, గిరి, షాహెదా, ఒభల్లోజు వెంకన్న, కోటేశ్వర్రావు, సతీశ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని మాస్టర్ మైండ్స్ పాఠశాలలో జాతీయ హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు హిందీ దినోత్సవ గొప్పతనాన్ని వివరించారు. అనంతరం పాఠశాలలో పనిచేసే హిందీ ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభా సర్వేశ్వర్రావు, నర్సింహారావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మబంధువు సీఎం కేసీఆర్



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ప్రతీ నియోజకవర్గంలో 1500 మందికి దళిత బంధు యూనిట్లు మంజూరీ చేయడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు దళితులకు ఆత్మబంధు అయ్యారని ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్నాయక్ అన్నారు. ఇల్లెందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నియోజకవర్గంలోని దళితబంధు ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా ప్రతీ నియోజకవర్గానికి 500 యూనిట్లు మంజూరీ చేయగా, ప్రస్తుతం మరో 1500 యూనిట్లు మంజూరీ చేశారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి దళితునికి ఈ పథకం అంచెల వారీగా వర్తిస్తుందన్నారు. ఈ పథకాన్ని ఎలా అమలు చేయాలి, పథకం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి దళితునిపై ఉందన్నారు. మంచిగా సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు ఎక్కాలని ఆశించారు. సమావేశంలో రైతుబందు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిగండ్ల మాధవరావు, ఈఆర్ఎస్ నాయకులు యలమద్ది రవి, దళితబంధు నియోజకవర్గ ముఖ్య నాయకులు అంతోటి అచ్చయ్య, మేకల శ్యామ్ మాదిగ, జనగం కోటేశ్వరరావు, ఎంటెక్ మహేందర్, పడిదల నవీన్కుమార్, గంగుల సత్యనారాయణ, గిన్నారపు రాజేశ్, తాండ్ర నాగరాజు, వంగూరి కోటయ్య, పుల్లూరు వెంకటేశ్వర్లు, వాళ్లపుదాసు వెంకటేశ్వర్లు, దేశపాక మురళీకృష్ణ, కనకం రమణయ్య, పేరుక వెంకన్న, బోశాల దుర్గారావు, పోదూరి లక్ష్మీనరసింహా, ఆదురి రవి, ముత్యాల శ్రీనివాసు, నారపాక రాంబాబు, నెమలి ధనలక్ష్మి, బొప్పి భాగ్య, గన్రాతి చంద్రావతి పాల్గొన్నారు.

## సుదిమళ్ల గురుకులాన్ని సందర్శించిన బీసీ వెల్ఫేర్ ఆఫీసర్



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
జిఆల్ల బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సురేందర్ బుధవారం సుదిమళ్ల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్ని సందర్శించారు. ఇటీవల సంక్షేమ హాస్టళ్లలో వాతావరణ మార్పుల కారణంగా విద్యార్థులు తరచూ అనారోగ్యం పాలవ్వడం, అవాంఛనీయ సంఘటనలు జరగడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో హాస్టళ్లను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల, కళాశాల ప్రాంగణం, డెర్మిటరీ, కిచెన్, డైనింగ్ హాల్ను సందర్శించారు. కళాశాల, పాఠశాలలోని ప్రతీ తరగతి గదిని సందర్శించి విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాఠ్యాంశాల బోధన ఎలా ఉన్నది, మెనూ అమలు జరిగే తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏవిధమైన ఇబ్బందులు వస్తే వెంటనే ప్రిన్సిపాల్, వార్డెన్లకు తెలపాలని ఆయన సూచించారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : సీడీపీఓ



**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:**
పిల్లలు ఆరోగ్యవతంగ ఎదగాలన్న,పౌష్టికంగ ఉండాలన్న పౌష్టిక ఆహారంతోనే సాధ్యామైతుందని ఐసీడీఎస్ ఇల్లందు ప్రాజెక్ట సీడీపీఒ లక్ష్మిప్రసన్న అన్నారు.బుధవారం నేహ్రునగర్ అంగన్వాడి కేంద్రంలో పోషక పధార్థలను ప్రదర్శించిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఎదిగే పిల్లలకు సంపూర్ణమైన,అన్ని రకల పోషకాలు ఉన్న ఆహారాన్ని అందించాలన్నారు.ప్రధానంగ పసుపు రంగులో ఉన్న అన్ని రకాల పండ్లలో,ఆకు కూరల్లో,పాలు,పండ్లు,కోడు గ్రుడ్లు,అన్ని రకాల పప్పుదినుస్సుల్లో పిల్ల ఎదుగులకు అవసరమైన అన్ని రకాల విటమీన్స్,మినరల్స్ ఉంటాయన్నారు.వీటిని రోజువారి మోతాదులో పిలల్లకు రోజువారి అహర:ంలో అందివాచలన్నారు.ఇక అంగన్వాడీ కేంద్రాల ద్వార పిల్లలకు అవసరమైన పోషకాలు ఉన్న అహరాన్ని అందిసు న్నాయన్నారు .వీటిని పిల్లలకు అందించేందుకు తల్లిదండ్రులు సహకరించాలన్నారు.ఇదిఇలా ఉండగ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన 24వ వార్డు కౌనిలర్ వాంకుడోత్ తార ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓలు రత్నకుమారి,విజయకుమారి,సర్కిల్ సూపర్వైజర్ విజయా,పోషన్ అభియాన కోర్డినేటర్ ఇందు, ఆగన్వాడీ టీచర్స్ ఆజ్మీర సక్కుబాయి,బి అరుణకుమారి,సీహెచ్ సరస్వతి, డి.దేవేంద్రా, అయాలు రాజమ్మ, ఘూన్సీ గర్భిణీలు,టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు

## కృష్ణకు సన్మానం



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
కోయగూడెం ఓపెన్కాస్టులో సీపీఐ అనుబంధ తెలంగాణ రాష్ట్ర గిరిజన సమితి సభ్యులు గుగులోత్ కృష్ణకు కార్మికులు ఘనంగా సన్మానించారు.బుధవారం ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఇటీవల జరిగిన గిరిజన సమాఖ్య రాష్ట్ర మహాసభల్లో గుగులోత్ కృష్ణ రాష్ట్ర సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బ్రహ్మం, రాజు, నాగేశ్వరావు, ఎఐటియుసి డివిజన్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, కొంగర వెంకటేశ్వర్లు,సర్వర్, సామల శ్రీనివాస్, ఇబ్రహీం, సమ్మయ్య, షబ్బీర్, వెంగల రవి, జోగరావు,భావ్సింగ్, రాజ్యా, లక్ష్మయ్య,




## అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : హరిసింగ్



**ఏజేన్సీప్రతినిధి,ఇల్లందు,ప్రభాతవార్త:**
టీఆర్ఎస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిషలు అభివృద్ధే ప్రధాన లక్ష్యంగ కృషి చేస్తాంటాడని ఇల్లందు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్ అన్నారు.బుధవారం మండలంలోలని ఒడ్డుగూడెం పంచాయతీ పరిధిలోని ముకుందాపురం,చెన్నంగులగడ్డలో రూ.6లక్షల మండల పరిషత్ నిధులతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. తండాలను,గుడాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి వాటి అభివృద్ధే లక్ష్యంగ వేల కోట్లు వెచ్చించిన ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ అన్నారు.దేశానికి పల్లెలే పట్టుకోమ్మలు అన్న మహత్ముని కలలను సార్థకం చేసే దిశగ మన ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నడన్నారు.ఈ కార్యక్రమకంలో జెడ్పీటీసీ ఉమాదేవి,ఎంపీపీ చీమల నాగరత్నమ్మ,వైఎస్ ఎంపీపీ ప్రమోద్కుమార్,ఎంపీటీసీ పూనెం లింగమ్మ,పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ బండారు శ్రీను,స్థానిక సర ంచలు,టీఆర్ఎస్ నాయకులు పాల్గన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సీమంతాలు



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
దాసుతండా గ్రామ పంచాయతీ పరిధిలో గల లచ్చుతండా అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కె. అనురాధ ఆధ్వర్యంలో గర్భిణిలకు సీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసం,అన్నప్రసన్నం బుధవారం నిర్వహించారు. అర్హులైన వారు అంగన్వాడీ కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో పోషిక విలువలతో కూడిన ఆహారాన్ని లబ్ధిదారులకు అందజేస్తారని అన్నారు. అనంతరం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని గర్భిణిలకు తల్లులకు వివరించారు. మండలంలోని గంగారం,పెగళ్లపాడు తదితర గ్రామ పంచాయతీల్లో కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలలో ఆయా సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నులిపురుగు నివారణ దినోత్సవం



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
నేడు జాతీయ నూలిపురుగు దినోత్సవమని సులానగర్ ప్రాథమిక వైద్యధికారి విరుగు నరేశ్ తెలిపారు. బుధవారం వైద్య సిబ్బందికి,అంగన్వాడీ టీచర్లకు, ఆశకార్యకర్తలకు నులి పురుగుల నివారణ మాత్రల గురించి అవగాహన కల్పించారు. ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారికి మాత్రలు వినియోగించుకోవచ్చునని అన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అఫిసర్ సీతమ్మ, పబ్లిక్ హెల్త్ నర్స్ సత్యవతి, సూపర్వైజర్లు గుజ్జ విజయ, శకుంతల, నాగుబండి వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు అనురాధ, లక్ష్మి, రోజా,కరుణకుమారి, ఏఎన్ఎంలు అంగన్వాగీ టీచర్లు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## కూనంనేని అభినందన సభను జయప్రదం చేయండి

*గుండాల, ప్రభాతవార్త:*



ఈ నెల 16న ఖమ్మంజిల్లా నాయకులగూడెం నుంచి జరిగే కూనంనేని సాంబశివరావు స్వాగత ర్యాలీని విజయవంతం చేయాలని సిపిఐ ల మండల కార్యదర్శి వంగబోయిన రమేశ్ కోరారు. బుధవారం పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైనా కొత్తగూడెం మాజీ శాసన సభ్యులు కూనంనేని ఎన్నిక అనంతరం తొలిసారిగా రాష్ట్ర కార్యదర్శిగా జిల్లాకు వస్తున్నందున సిపిఐ జిల్లా సమితి ఈ నెల 16 నాయకుల గూడెం వద్ద గల తెలంగాణ సాయుధపోరాడ వీరుడు రావి నారాయణరెడ్డి స్తూపం నుంచి ద్విచక్రవాహన ర్యాలీ, కొత్తగూడెం క్లబ్‌లో అభినందన సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ర్యాలీ అనంతరం నిర్వహించే సభలో పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీకేఎంయూ మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్కే.సాధిక్, పల్లెరు రవివర్మ, బొబ్బిలి శ్రీరామ్, వెంకన్న, రాజేశ్, గంగాధరి రవి, గడ్డం నాగరాజు, కొప్పుల తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులపై దాడిని ఖండించాలి



*గుండాల, ప్రభాతవార్త:*

న్యాయం కోసం పోరాటం చేస్తున్న వీఆర్ఏలు, సింగరేణి కాంట్రాక్టు కార్మికులు శాంతియుతంగా ఛలో అసెంబ్లీ కార్యక్రమాలకు వెళ్తున్న నాయకులను అక్రమ అరెస్టులు చేయడమే కాకుండా వీఆర్ఏలపై లాఠీ చార్జీని ఖండించాలని న్యూడెమోక్రసీ నాయకుల ఎంపీపీ ముక్తి సత్యం డిమాండ్ చేశారు. బుధవారం ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే సింగరేణి కాంట్రాక్టు కార్మికులందరిని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి నేటికి ఎనిమిదేళ్లు గడుస్తున్నప్పటికీ నేటికీ నెరవేర్చలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకపోవడం శోచనీయమన్నారు. యాభై రోజుల నుంచి వీఆర్వోలు నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. సమ్మె కాలంలో 30 మందికిపైగా వీఆర్యేలు మృతి చెందారని ప్రభుత్వ ఒక్కొక్కరికి రూ.50 లక్షలు చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని జేఏసీ ఏర్పాటు చేసుకుని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండాల సర్పంచ్ కొమరం సీతరాములు, ఆరెం నరేశ్, వెంకన్న, కృష్ణ, అబ్బుల్, లాలయ్య, ఎల్లన్న, లాలు, నగేశ్, కొప్పులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఫాగింగ్

*కామేపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :*

ముచ్చర్ల గ్రామం లో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో దోమల నివారణకు బుధవారం రాత్రి ముమ్మరంగా ఫాగింగ్ నిర్వహించారు.ప్రజలుపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నీరు నిల్వఉండకుంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లూసీ కోరారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. పంచాయితీ కార్యాలయంలో లైట్లు ఏర్పాటు చేశారు.

## బదిలీలు,పదోన్నతులు కల్పించాలి

*కామేపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

రాబోయే దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులను ప్రభుత్వం చేపట్టాలని పీఆర్టీయు మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి పి.రాములు డిమాండ్ చేశారు.సభ్యత్వం, జనరల్ ఫండ్ క్యాంపెయినింగ్‌లో మద్దులపల్లి, ముచ్చర్ల, భాసిత్‌నగర్, పండితాపురం తదితర పాఠశాలలను బుధవారం సందర్శించి ఉపాధ్యాయుల,పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్‌లు మంజూరు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్, మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వెంకటేశ్వర్లు, పీ.జయ, దుర్గయ్య, పాల్ జ్యోతి, నాగలక్ష్మి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సాధారణ సమావేశం

*దమ్మపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*



నేడు అనగా గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సాదారణ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ చంద్రశేఖర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన పలు కార్యక్రమాలపై సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మద్యాహ్నం 2గంటలకు జరిగే సమావేశానికి మండలంలోని జెడ్పీటిసి, ఎంపిపిలతో పాటు అన్ని పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటీ చైర్మన్‌లతో పాటు అన్ని శాఖల అధికారులు సాధారణ సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను విజయవంతం చేద్దాం:ఎమ్మెల్యే



*అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

నియోజకవర్గంలో మూడు రోజుల పాటు జరిగే జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు కోరారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అన్ని ప్రభుత్వ శాఖల అదికారులతో, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎవరెవరు ఏ బాధ్యతలు చేపట్టారో ఆ విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. అధికారులు అందరూ సమన్వయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, తహాశీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపిడిఓ విద్యాధర్‌రావు, ఎడిఎ అఫ్జల్‌భేగం, సిడిపిఓ రోజారాణి, నాయకులు బండి పుల్లారావు, మోహన్‌రెడ్డి, ఎస్ఐ చల్లా అరుణ, ఎంపిఓ సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

పిల్లలు పిన్నవయస్సులో అందించే పోషకాహారంతోనే ఆరోగ్యంగా ఉంటారని 13వార్డు కౌన్సిలర్ కడకంచి పద్మ, ఐసీడీఎస్ సీడీపీవో లక్ష్మి ప్రసన్న అన్నారు. బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు, గర్భిణీలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ప్రతి గర్భిణీ పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. చిన్నపిల్లల తల్లులు సైతం తమ పిల్లలకు అంగన్ వాడీ కేంద్రం నుంచి అందించే గుడ్లను, ఆహార పదార్థలను తినిపించాలని అంతే కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవోలు విజయకుమారి, రత్నకుమారి, సూపర్‌వైజర్లు కవిత, అంగన్‌వాడీ టీచర్లు విజయ, నాగమణి, మల్లికాంబ, ఆదిలక్ష్మి, ఆయాలు షాహీన్, సుభద్ర, ఆర్పీ కృష్ణవేణి, సమైక్య అధ్యక్షురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## 19ఏళ్ళ లోపు వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు

*కామేపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజనం తర్వాత 1వ,సంవత్సరం నిండిన పిల్లల దగ్గర నుంచి 19సంవత్సరాల వయస్సుగల వారందరికి ఆల్బెండజోల్ మాత్రలు వేస్తామని డాక్టర్ రచ్చశ్రావణ్‌కుమార్ బుధవారం తెలిపారు.మండలంలో అన్ని అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాలలు,జూనియర్ కళాశాలలో ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందని తెలిపారు.అన్ని శాఖల అధికారులు తహాశీల్దార్,మండల అభివృద్ధి అధికారి,విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతం చేసి మండలంను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దటలో సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.




## పోడు గిరిజనులను ఇబ్బంది పెట్టవద్దు



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

ఎన్నో ఏళ్ళుగా పోడు చేసుకొని సాగు చేసుకుంటున్న పేద గిరిజనులను ఇబ్బందిపెట్టవద్దని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు దంజు నాయక్ అటవీ అదికారులను కోరారు. బుధవారం మండల పరిధిలోని గాండ్లగూడెం గ్రామంలో పోడుభూమి సమస్యపై రైతులతో మాట్లాడారు. దాదాపుగా 18 సంవత్సరాల నుండి పేదలు పోడుసాగుచేసుకొని జీవిస్తున్నారని వారు పంటలు పండించుకునే విధంగా అవకాశం కల్పించాలని, సాగులో ఉన్నవారి జోలికి వెళ్ళవద్దని అటవీ అధికారులను కోరారు. దళిత, గిరిజన, వెనకబడిన తరగతుల వారికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.

## యోగా గురువుకు సత్కారం



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట వాసవిక్లబ్ ఆధ్వర్యంలో బుధవారం యోగా గురూజీని ఘనంగా సత్కరించారు. స్థానిక శ్రీ సత్యసాయి కల్యాణ మండపంలో గత 10రోజులుగా శ్రీరామ్ గురూజీ పర్యవేక్షణలో యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. యోగాపై చక్కటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపధ్యంలో వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, బోగవల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో పోషణామాస కార్యక్రమం



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నారాయణపురం బిసి అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆద్వర్యంలో పోషణామాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలో గర్భిణీలకు సామూహిక సీమంతపు వేడుకను నిర్వహించారు. గర్భిణీలకు సాంప్రదాయ బద్ధంగా పసుపు, కుంకుమ, గాజులతో కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రోజారాణి, సూపర్‌వైజర్ పద్మావతి, సర్పంచ్ కంగాల పరిమేష్, అంగన్‌వాడీ టీచర్ సుందరి, నాగమణి, సావిత్రి, రాణి, రాధ, వెంకటమ్మ పాల్గొన్నారు.

# సిటిఎఫ్ నిధులతో అంతర్ రహదారులకు మహర్దశ

**కారేపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 14**

ఎంఎల్ఏ నిదులతో మంజూరైన సిసి రహదారి పనులకు బుధవారం భాగ్యనగర్‌తండా గ్రామంలో సిసి రహదారి పనులను ఎంపిపి మాలోతు శకుంతల, జడ్పిటిసి వాంకుడోతు జగన్, ఆత్మ కమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణలు ప్రారంభించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి గ్రామ అభివృద్ధి కోసం రూ. 8 లక్షలు సిసి రోడ్లకు మంజూరి చేయడం పట్ల ఎంఎల్ఏ ధన్యవాదాలు తెలిపారు. ఆ నిధులతో గ్రామీణ ప్రాంతాలలో అంతర రహదారులకు మహర్దశ



పట్టనున్నదని చెప్పారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గానికి సంబందించి మంజూరయ్యే నిధులతో మండలంలోని అనేక పంచాయతీలలో అంతర రహదారులు,డ్రైన్లు నిర్మాణ పనులు పూర్తవుతాయని చెప్పారు. ఇటీవల కొన్ని పంచాయతీలకు ఆదర్శయోజన పథకం కింద మంజూరైన నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించే క్రమంలో పనులు చేపట్టనున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో మండల తెరాస అధ్యక్షులు తోటకూరి రాంబాబు, ప్రదానకార్యదర్శి అజ్మీర వీరన్న,ఎంపిటిసి ఆలోతు ఈశ్వరీ నందరాజు, భాగ్యనగర్ తండా సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల , సొసైటీ డైరక్టర్లు అడ్డగోడ అయిలయ్య, మర్సకట్ల రోశయ్య,నాయకులు బత్తుల శ్రీనివాసరావు, మీడియా కోఆర్డినేటర్ భూక్యా రాంకిషోర్‌నాయక్, వార్డు సభ్యులు వాంకుడోతు సక్రు, దశానియా అరుణ, పంచాయతీ సెక్రటరీ గుగులోతు సురేష్ పాల్గొన్నారు.




## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**కారేపల్లి, ప్రబాతవార్త, సెప్టెంబర్ 14**



కారేపల్లి ప్రబుత్వ జూనియర్ కళాశాలలో వివిధ సబ్జెక్టులలో బోధించేందుకు అతిధి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఆయన మాట్లాడుతూ 2022-23 విద్యాసంవత్సరానికి అతిది అధ్యాపకులుగా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్దులు ఈనెల 17న సాయంత్రం 4 గంటల లోపు దరఖాస్తులు అందజేయాలన్నారు ఒక పీరియడ్‌కు రూ. 390 చొప్పున నెలకు రూ. 28080లకు మించకుండా వేతనం చెల్లిస్తారన్నారు కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంగ్లీష్, మెకానికల్ టెక్నీషియన్, తెలుగు మాధ్యమాలలో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు అర్హులైన అభ్యర్దులు ఎం.ఏ ఇంగ్లీష్, బిటెక్, ఎంటెక్ మెకానికల్‌లో 50శాతం మార్కులతో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నండి స్టడీసర్టిఫికెట్లు, ఇంటర్, డిగ్రీ,పిజి ధృవపత్రాలు 4నుండి 10 వ తరగతి వరకు స్టడీసర్టిపికెట్ల జిరాక్స్ కాపీలు దరఖాస్తుకు జతపరచాలన్నారు విద్యార్దుల సౌలబ్యం కోసం అదనపు తరగతులను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# శాంతి నిలయంలో జన్మదిన వేడుకలు

**వైరా,సెప్టెంబర్14,ప్రభాతవార్త:**

ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత, మోహన్‌రావు దంపతుల దత్త పుత్రిక సోను, గుడిమెట్ల నాగరాణి, రవికుమార్ దంపతుల ప్రధమ కుమారుడు గుడిమెట్ల వెంకటేష్ జన్మదిన వేడుకలను బుధవారం మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు ఘనంగా నిర్వహించారు.అనాధ దివ్యాంగ పిల్లల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా వైరా



పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో సేవ చేయాలనే ఆలోచన, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ ఆల్ఫీ, సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ శాంతి నిలయంలో నిరంతరం దివ్యాంగులకు సేవ చేస్తున్న గుడిమెట్ల రజితను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు మానవత్వంతో ఆలోచించి శాంతి నిలయంలో ఉన్న దివ్యాంగులను ఆదరించి చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేఘన, గుడిమెట్ల మోహన్‌రావు, గుడిమెట్ల నాగరాణి, గుడిమెట్ల వెంకటేష్, గుడిమెట్ల లోహిత్‌సాయి, భూక్యా నాగరాజు, భూక్యా సృజన, శాంతినిలయం సిస్టర్స్ మరియా, రోజిలియా, సృతి, సంజనా తదితరులు పాల్గొన్నారు.

## సుశీలమ్మకు నివాళి



**వైరా,సెప్టెంబర్14,ప్రభాతవార్త:**

వైరా మండల స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డా పుల్లయ్య మాతృమూర్తి దొడ్డా సుశీలమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సిపిఐ బృందం, ముసలిమడుగు గ్రాసమ్ధులు దొడ్డా పుల్లయ్య నివాసానికి వెల్లి దొడ్డా సుశీలమ్మకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి దొడ్డా పుల్లయ్య కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, వైరా నియోజకవర్గ కార్యదర్శి యర్ర బాబు, సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవవరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు కొండా రామకృష్ణ, ఏఐటియుసి మండల కార్యదర్శి గారపాటి అశోక్ తదితరులు వెల్లి నివాళులు అర్పించారు.

## ఘనంగా హిందీ దివస్ కార్యక్రమం



**వైరా,సెప్టెంబర్14,ప్రభాతవార్త:**

గన్నవరం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా హిందీ దివస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య తెలిపారు. దేశంలో గుర్తించిన 22 భాషల్లో హిందీని అధికార భాషగా గుర్తించడం జరిగిందని, దేశంలో దాదాపుగా 52కోట్ల మంది హిందీని మాట్లాడుతున్నారని ప్రధానోపాధ్యాయులు అన్నారు. హిందీ భాష యొక్క గొప్పతనాన్ని విద్యార్ధులకు హిందీ బాషా ఉపాధ్యాయురాలు భవాని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధులు హిందీ భాష గొప్పతనాన్ని తమ ఉపన్యాసాల ద్వారా, నృతానయల ద్వారా, పాటల ద్వారా, నాటికల ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యోహాన్, నాగమోహిని, రామకృష్ణస్వామి, నరసింహారావు, ఆదర్శకుమార్, విద్యార్ధులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ



**వైరా,సెప్టెంబర్14,ప్రభాతవార్త:**

సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ఆధ్వర్యంలో సంస్థ ఉపాధ్యక్షులు ఏనుగు శివరాఘవ తన తండ్రి పుట్టినరోజు సందర్భంగా వైరా మండలం తాటిపూడి గ్రామంలో వృద్ధులు, వికలాంగులు, అనాధలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మాలతిదాస్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా అవసరమైన వారికి సేవ చేయడం కోసం తమవంతు సహాయ సహకారాలు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్‌బాబు, సంస్థ ప్రతినిధులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజానాయకుడు బాబూరావు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



ఎస్.కొత్తగూడెం గ్రామానికి చెందిన చిరుకాని బాబురావు (65) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. అతని దశదిన కర్మలకు హాజరైన పలువురు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.తెల్లం వెంకట్రావు, మండల అధ్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తి, ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, సర్పంచ్ కారం జయమ్మ, ప్రధాన కార్యదర్శి రాముడు, సోషల్‌మీడియా ఇంచార్జ్ తోట రమేష్‌లు, పలువురు సర్పంచ్‌లు, నివాళులు అర్పించారు. సీపీయం పార్టీ జిల్లా నాయకులు యలమంచి రవికుమార్, కారం పుల్లయ్య, యలమంచి వంశీకృష్ణ, నివాళులు అర్పించి,బాబురావు చేసిన సేవలను కొనియాడారు. దుమ్ముగూడెం మండలంలో నమస్తే తెలంగాణ రిపోర్టర్‌గా పనిచేస్తున్న చిరుకాని సత్యనారాయణ తండ్రి బాబురావు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు సత్యనారాయణను పలకరించి ధైర్యం చెప్పారు.

## నేత్రదానంపై అవగాహన సదస్సు

**వైరా,సెప్టెంబర్14,ప్రభాతవార్త:**



స్థానిక ఠాగూర్ విద్యాసంస్థలో ఖమ్మం నేత్రనిధి క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నేత్రదాన అవగాహన సదస్సును నిర్వహించారు. అంధత్వ నివారణ సంస్థ సభ్యులు, రిటైర్డ్ డిఆర్‌డిఏ పిడి సిహెచ్.హనుమంతరావు మాట్లాడుతూ నేత్రదానం ఎవరైనా చేయవచ్చుని, మరణానంతరం 8 గంటలలోపు నేత్రదానం చేయాలని, మరణించిన వారి కళ్ళను మూసి తడిగుడ్డ గాని, ఐస్ ముక్క గాని పెట్టాలని, నేత్రదానం చేసిన ఆ భౌతికఖాయాన్ని వారి స్వస్థలం చేర్చే వరకు ఉచిత వాహన సౌకర్యంఉంటుందన్నారు, నేత్రదానం వలన మరణించిన వ్యక్తి యొక్క కార్నియాలతో మరో ఇద్దరు అందులు ప్రపంచాన్ని చూస్తారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్,రిటైర్డ్ ఎంపిడివో ఎం.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మదన్‌లాల్

**వైరా,సెప్టెంబర్14,ప్రభాతవార్త:**



మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ బుధవారం వైరాలో పర్యటించారు. 4వ వార్డులో స్టంట్ వేయించు కున్న మర్సకట్ల రవిని పరామర్శించారు. 7వ వార్డులో తన్నీరు నాగేశ్వరరావు ఇంటికెళ్లి ప్రమాదం జరిగిన తీరు, ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. 5వ వార్డులో మాదినేని సునీత తల్లి ఇటీవల మరణించారు. సునీత ప్రసాద్‌ను పరామర్శించారు. అదే వార్డులో మల్లు మధులత ఇంటికెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మనద్‌లాల్ వెంట మాదినేని దుర్గాప్రసాద్, దొంతబోయిన గోపి, కొత్తా వెంకటేశ్వ రరావు, వజినేపల్లి చక్రవర్తి, మల్లేష్‌యాదవ్, మూల దుర్గాప్రసాద్, పాముల వెంకటేశ్వర్లు, చల్లా నర్సింహారావు, వేముల రత్నాకర్, కారుకొండ బోస్, మడుపల్లి కృష్ణ, నల్గొండ నాని, వీరబాబు యాదవ్, నల్లమోతు లక్ష్మీనారాయణ, రంగా సత్యనారాయణ, సాయి, కొమ్ము సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కేశవాపురంలో పత్తి, మిరప పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

*తల్లాడ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 14*

మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ జె హేమంత్‌కుమార్, డాక్టర్ కె రవికుమార్, తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ పత్తి, మిరప పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త హేమంత్‌కుమార్ మాట్లాడుతూ పత్తిలో ప్రస్తుత పరిస్థితిలో తామర పురుగు, పేనుబంక, టుబాకో స్ట్రీక్ వైరస్, కాయకుళ్లు తెగులు, గమనించినట్లు చెప్పారు. తామర పురుగుల నివారణకు ఫిప్రోనిల్ 2 ఎంఎల్ లీటరు లేదా ఎసిఫేట్ 1.5 గ్రా లీ, లేదా డైఫెన్‌థయూరాన్ 1.25 గ్రా లీ లేదా స్పైనటోరం 0.9 ఎంఎల్ లీటరు లేదా థయోమిథాక్సమ్ 0.25 గ్రా. లీ పిచికారి చేసుకోవాలని చెప్పారు.



అలాగే పచ్చదోమ నివారణకు ఫ్లిజానిల్ 2 ఎంఎల్ లీ లేదా ఎసిటామిప్రిడ్ 0.25 గ్రా లీ, లేదా ఎసిఫేట్ 1.5 గ్రా లీ లేదా ఫ్లోనికామిడ్ 0.3 గ్రా లీ పిచికారి చేసుకోవాలన్నారు. తలమాడు లేదా టుబుకో స్ట్రీక్ వైరస్ తెగులు నివారణకు పత్తిలో తామర పురుగుల ఉధృతిని తగ్గించడం ద్వారా అరికట్టవచ్చని కాయకుళ్ల తెగులు గమనించినట్లయితే కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా, స్ట్రెప్టోసైక్లిన్. ప్లాంటామైసిన్. పోషామైసిన్ 1 గ్రా లీ నీటికి కలిపి 15రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలని అన్నారు. పత్తిలో బోరాన్ లోపం గమనించినట్లయితే బోరాక్స్ 1.5 గ్రా లీ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలని సూచించారు. మిరప పంటలో ప్రస్తుత పరిస్థితులలో కాండం కుళ్ళ తెగులు గమనించినట్లయితే థయోజికార్బ్ 1.0 గ్రా లీ లేదా నోవాట్యారాన్ 0.75 గ్రా లీ,లేదా స్పైనటోరం 1 ఎంఎల్ లీ, లేదా ఇమామెక్టిక్ బోంజామెట్ 0.4 గ్రా లీ నీటిని కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు చైతన్య, సునీత, ఝాన్సీ రాణి, వణిశ్రీ, తల్లాడ ఎఈవోలు శివకుమార్, గురుమూర్తి, రైతులు వి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, రాము, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు




## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణి



*పెనుబల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త ::*

కొత్త లంకపల్లి ప్రాథమిక పాఠశాలలో 26 మంది విద్యార్థులకు సత్తుపల్లికి చెందిన సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సనాతన ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకళ్ళ సుధారాణి బుధవారం స్కూల్ బ్యాగులు, ఆమె పెరట్లో పండిన స్టార్ ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఇద్దరు అనాథ పిల్లలకు దుస్తులు వితరణ చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి యాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హేమలత, పుల్లారావు, సురేష్, సిఆర్‌పి రత్నకుమారి పాల్గొన్నారు.

## ఉత్తమ సర్పంచ్ 'రేణుకా ఈశ్వర్‌కు సన్మానం



*సత్తుపల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:*

కిష్టారం గ్రామ పంచాయతీ సర్పంచ్ రేణుకా ఈశ్వర్ నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ గ్రామ సర్పంచ్‌గా అవార్డుకు ఎంపికయ్యారు. బుధవారంపరిషత్‌కార్యాలయంలో ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్‌రావు ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు రేణుకా ఈశ్వర్ దంపతులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు,గంగారం సర్పంచ్ మందపాటి శ్రీనివాసరెడ్డి, మాట్లాడుతూ కిష్టారం సర్పంచ్ రేణుక ఈశ్వర్ ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజులలో కూడా జిల్లా , రాష్ట్ర స్థాయిలలో అవార్డ్ పొందాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ధన్‌రాజు, ఎంపిడీఓ వీరేషం, ఎంపీఓ కృష్ణ, ఏపీఓ బాబు, సీడీపీఓ , పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు నల్లంటి ఉదయలక్ష్మీ, కంచర్ల రమాదేవి, దుగ్గిరాల వాణి, తుమ్మూరు సరస్వతి, పాకాలపాటి శ్రీనివాసరావు, రేజర్ల సర్పంచ్ జక్కుల ప్రభాకర్ తదితర సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సాగు భూమి అమ్మినా, కొన్నా నేరమే

*కల్లూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*



ప్రభుత్వం పేదలకు ఇచ్చిన సాగుభూమి సాగు భూమి అమ్మినా, కొనుగోలు చేసినా దానికి అగ్రిమెంట్లు చేసినా నేరమే అని తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ తెలిపారు. ఒక వేళ ఆ విధంగా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హెచ్చరించారు. పలు గ్రామాలలో అలా చేస్తున్నట్లు సమాచారం అందిందని, అలా చేయవద్దని ప్రజలను కోరారు. ఆ విధంగా చేస్తే నష్టపోతారని పేర్కొన్నారు.

## నేషనల్ బిల్డర్ అవార్డు అందుకున్న సుధాకర్

*కల్లూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*



చెన్నూరు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు దంతాల సుధాకర్ బుధవారం నేషనల్ బిల్డర్ అవార్డు 2022ను స్వీకరించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కలిగి, జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేస్తూ, స్వచ్ఛందంగా సామాజిక సేవ చేస్తూ, అనేక విషయాల పట్ల సామాజిక చైతన్యం కలిగిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న 5 గురు ఉపాధ్యాయులను ఎంపిక చేసుకొని నేషనల్ బిల్డర్ అవార్డు 2022ను ఖమ్మంలో రోటరీ క్లబ్ ఆడిటోరియంలో ఆయనకు అవార్డు అందచేశారు. సుధాకర్ మాట్లాడుతూ నా సేవలను గుర్తించి, నన్ను ఈ అవార్డుకు ఎంపిక చేసి, ఈ రోజు నాకు అవార్డు ప్రధానం చేసినందుకు రోటరీ క్లబ్ ఖమ్మం వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు పొందిన సుధాకర్‌ను కల్లూరు మండల విద్యాశాఖ అధికారి ఎస్. దామోదర ప్రసాద్, ఎఫ్ఎల్ఎన్. నోడల్ అధికారి మాధవరావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## 15న జరిగే డీ వార్మింగ్ ను విజయవంతం చేయండి

*తల్లాడ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 14*



మండలంలో ఈనెల 15న గురువారం జరిగే డీ వార్మింగ్ (నులిపురుగుల నివారణ ) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యులు డాక్టర్ వి నవ్యకాంత్ అన్నారు 1 సంవత్సరం వయసు నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలకు, అల్బెండజోలు మాత్రలు వేయనున్నట్లు చెప్పారు ఒక సంవత్సరం నుండి 2 సంవత్సరాల లోపు వయసు గల పిల్లకు అర మాత్ర, 2 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఒక మాత్ర వేయనున్నట్లు చెప్పారు. అన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో,,అంగన్వాడీ కేంద్రాలలో మాత్రలు వేయనున్నట్లు చెప్పారు.

అన్నారుగూడెంలో.. పలు రోడ్లను, నీటితొట్లను సర్పంచ్ మారెళ్ల మమత పరిశీలించారు డాక్టర్ గోపి, సిహెచ్ఓ బాస్కర్, సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య,కార్యదర్శి వేణుతో కలసి నీటితొట్లను పరిశీలించి నీరు నిల్వ లేకుండా రహదారులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

## విఆర్ఏల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉంది: జక్కంపూడి



*తల్లాడ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 14*

విఆర్ఎల న్యాయమైన సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని తెరాస జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి అన్నారు బుధవారం విఆర్ఎల దీక్షాశిబిరాన్ని సందర్శించిన అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం విఆర్ఎల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని ఈ మేరకు మంత్రి కెటిఆర్ విఆర్ఎలకు స్పష్టమైన హామీ ఇచ్చారని ఈ సందర్భంగా సమ్మెను విరమించుకోవాలని విజ్ఞప్తి చేసారు ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు దుండేటి వీరారెడ్డి, నాయకులు షేక్ జానీషరీఫ్, కోట శ్రీను, తలారి శ్రీను, గంధం నరసింహారావు, షేక్ మస్తాన్, ఎం హుస్సేన్, లూర్దు, జెసింత, నాగరాజు, ఖాదర్, రహీమ్ పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకం

*తల్లాడ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 14*

మండల పరిధిలోని కుర్నవల్లిలో కొలువై ఉన్న శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి దేవాలయంలో బుదవారం అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. కుర్నవల్లికి చెందిన స్వర్గీయ దోకుపర్తి బాబూరావు ధర్మపత్ని రమాదేవి కుమారుడు దోకుపర్తి అవినాష్ ఆలయంలో అయ్యప్పస్వామికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు వినోద్‌శర్మ, దేవాలయ ఛైర్మన్ అన్నం కోటారెడ్డి, ఆయనకు ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు.

## జాతీయ నట్టల నివారణ అవగాహన ర్యాలీ

*పెనుబల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త ::*



లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది బుధవారం జాతీయ నట్టల నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. 1నుండి 19 సంవత్సరాల్లోపు పిల్లలందరకి ఆ ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తామని లంకాసాగర్ వైద్యురాలు డాక్టర్ శాంతారాణి తెలిపారు. మండల పరిధిలో మొత్తం 13,900 మంది పిల్లలకు గురువారం అన్ని పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాలలో, గృహాలలో సిబ్బంది ఈ మాత్రలు వేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎవరైనా పిల్లలు అనారోగ్యంతో ఉన్న వారికి తిరిగి ఈ నెల 22వ తేదీన మాత్రలను అందజేస్తారని తెలిపారు. ఈ ర్యాలీలో హెచ్ఇఒ శ్రీనివాసరావు, హెచ్ఎస్. ప్రకాశరావు, పొట్టెమ్మ, నిర్మలకుమారి, పిహెచ్ఎన్. ప్రమీల, హెచ్‌వి కరీముల్లా, ఆరోగ్య కార్యకర్తలు మరియమ్మ, వరలక్ష్మి, మంగతాయారు, శాంత, నాగమణి, కృష్ణకుమారి, ఆశాలు మరియమ్మ, శాంత, వెంకటలక్ష్మి, రాణి, జ్యోతి, రజని పాల్గొన్నారు.

## సామేలుపై దాడికి యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



*తల్లాడ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 14*

రంగంబంజరలో ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆ సంఘ జిల్లా అధ్యక్షులు ధర్మసోతు ధశరద్‌నాయక్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన బహుజన కోసం నిరంతరం శ్రమిస్తున్న మద్దిశెట్టి సామేలుపై పది మంది కావాలని చత్తీస్‌గఢ్ నుండి వలస వచ్చిన వ్యక్తులు దాడి చేయాలని ప్రయత్నం జరుగుతుందని దీనిని తమ సంఘం ఖండిస్తుందని చెప్పారు. బిసికి చెందిన వ్యక్తి అయినా 20 సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల కోసం వాళ్ల సంక్షేమం కోసం పనిచేస్తున్న వ్యక్తిపై ఎలాంటి దాడులు జరిగినా ,అక్రమ కేసులు బనాయించినా ఊరునేది లేదని అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా తమ సమితి ద్వారా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సమితి రాష్ట్ర కార్యదర్శి గుగులోతు కృష్ణ జిల్లా ప్రదాన కార్యదర్శి బాబూరావు నాయక్, వైరా ఇంచార్జి నాగేశ్వరరావు నాయక్, రాము నాయక్, వెంకటేశ్వరనాయక్, గోవిందు నాయక్, శివా నాయక్, సురేష్ నాయక్, పాల్గొన్నారు.

# చావా పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :** సాయుధ తెలంగాణ పోరాట వారోత్సవాల్లో భాగంగా బుధవారం కొక్కిరేణి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోదుడు చావా వెంకటేశ్వరరావు స్మారక స్థూపం వద్ద సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దంతాల బాలరాజు సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, కార్యవర్గ సభ్యులు మహ్మద్‌మౌలానా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భాగం హేమంతరావు మాట్లాడుతూ... సాయుధ పోరాటంలో పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా దొరలు, దేశముఖ్, రజాకారుల మూకలను తరిమి కొట్టి తెలంగాణకి విముక్తి కలిగించింది. కమ్యూనిస్టులేనని అదే స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న నేటి పాలకులను సైతం తరిమి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు.



భూమి కోసం, భుక్తి కోసం, అణగారిన వర్గాల విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు చావా వెంకటేశ్వరరావు పాత్ర స్ఫూర్తిదాయకమని,నిజాం నవాబు పాలనకు ఎదురొడ్డి ధైర్య సాహసాలతో ఆయన వీరోచిత పోరాటంలో పాల్గొన్నారన్నారని, సీపీఐ రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా పేర్కొన్నారు. ఎర్రగడ్డ గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు చింతలపూడి కృష్ణయ్య భార్య భద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆమె దశదిన కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటొరెడ్డి, కొండవర్తి గోవిందరావు, సీపీఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాల్‌కృష్ణ, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలేపొంగు వెంకటేశ్వరు, చావా వెంకట్రావు, ఇంటూరి వెంకటేశ్వరరావు, చావా అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పోషకాహార మహోత్సవాలు



**ముదిగొండ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** తల్లులకు మంచి పౌష్టికాహారం అందినప్పుడే పుట్టబోయే బిడ్డలు పుష్టిగా ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ సామినేని హరిప్రసాద్ బుధవారం పేర్కొన్నారు. రైతు వేదికలో ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతాలు, అన్నప్రసన్న, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీలు, తల్లులు పౌష్టికాహారాలను తీసుకున్నప్పుడే పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడన్నారు. బిడ్డ ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారి భవిష్యత్ బాగుంటుందన్నారు. అనంతరం గర్భిణీలు, తల్లి పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. పిల్లలతో అధికారులు, ప్రజాప్రతినిధుల వేషధారణలతో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పసుపులేటి దుర్గ, సర్పంచ్ మందరం లక్ష్మీ, డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ సంధ్యారాణి, పోషణ అభియాన్ డిస్ట్రిక్ కో ఆర్డీనేటర్ హిమబిందు, సీడీపీవో బి సర్వసతి, సూపర్‌వైజర్లు విజయలక్ష్మీ, రాజకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సై తమను కులం పేరుతో దూషించలేదు

**-కావాలనే కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారు -గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, దళితులు ప్రశాంత్, శ్రీకాంత్**

**నేలకొండపల్లి, ప్రభాతవార్త:** తమను ఎస్సై జి.స్రవంతి కులం పేరుతో దూషించలేదని, ఎస్సై తమను కులం పేరుతో దూషించిందని జరిగే ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని నేలకొండపల్లి గ్రామంకు చెందిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, దళితులు సోడెపొంగు ప్రశాంత్, సోడెపొంగు శ్రీకాంత్ స్పష్టం చేశారు. బుధవారం ఎస్సీ కాలనీ నందు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సోడెపొంగు ప్రశాంత్, సోడెపొంగు శ్రీకాంత్ తమ కుటుంబ సభ్యులతో కల్సి విలేకరులతో మాట్లాడారు. గణేష్ నిమజ్జనం ఊరేగింపులో ఎస్సై తన సిబ్బందితో వచ్చి డిజే తీసుకుపోతుంటే కమిటి సభ్యులము అడ్డుకున్నామని, తాము వివరణ



ఇచ్చే తరుణంలో అప్రయత్నంగా తమ చేయి తగలడంతో ఎస్సై కోపంతో 'తాగిన కొడుకుల్లారా ఏం చేస్తున్నారో అర్థమౌతుందా' అని మాత్రమే అన్నారని వివరించారు. ఎస్సై తమను కులం పేరుతో దూషించలేదని చెప్పారు. ఈ సంఘటనను సోషల్ మీడియాలో కొందరు నాయకులు కావాలనే తప్పుడు పోస్టింగ్‌లు పెట్టడం వల్లనే సమస్య పెద్దదిగా మారిందని చెప్పారు. కొందరు కావాలనే తప్పుగా వక్రీకరించారని,ఈ విషయాన్ని రాజకీయం చేయవద్దని కోరారు. తమ వల్ల ఎస్సైకు ఏమైన ఇబ్బంది కల్గితే తాము క్షమాపణలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని ,కావాలనే కొంతమంది ఎస్సై పైన దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. కుల రాజకీయాలకు తమకు సంబంధం లేదని, మమ్మల్ని ఇబ్బంది పెట్టకండి, మా జోలికి రావద్దని, మా భవిష్యత్తును పాడు చేయకండి అని వేడుకున్నారు. ఈ సమావేశంలో వారి బంధువులు చిన్నపొంగు వీరస్వామి, సోడెపొంగు రామారావు, చిన్నపొంగు వీరస్వామి, సోడెపొంగు ఈశ్వరీ పాల్గొన్నారు.

## సులువుగా పంట ఉత్పత్తుల విక్రయం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** పంటల నమోదు ప్రక్రియ వలన రాబోయే కాలంలో పంటల ఉత్పత్తుల విక్రయం రైతులకు ఎంతో సులువుగా ఉంటుందని ఏడిఏ ఎస్.విజయ చంద్ర తెలిపారు. బోదులబండ గ్రామ రెవెన్యూ పరిధిలో వానాకాలం-2022 సంవత్సరానికి వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేసిన పంటలను బుధవారం పరిశీలించారు. అలాగే, సుర్దేపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్లు, పంటలను నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి ఎస్‌వికే నారాయణరావు తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు బి.అవినాష్ , ఐ.ఉదయకిరణ్, పాల్గొన్నారు.

# ఎస్సైని సస్పెండ్ చేయాలని దళితులు, ప్రజా సంఘాల ర్యాలీ

**నేలకొండపల్లి, ప్రభాతవార్త:** దళితులను కులం పేరుతో దూషించి అవమానపర్చిన ఎస్సై జి.స్రవంతిని వెంటనే సస్పెండ్ చేసి, ఎస్సీ,ఎస్టీ ఎట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, బిఎస్‌పి, టిఎమ్మార్పీఎస్, ప్రజాపంథా, పిడిఎస్‌యు, ఎంఎస్ఎఫ్, కుల సంఘాలు, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బుధవారం ఇక్కడ ర్యాలీ నిర్వహించారు. పిఎస్సార్ సెంటర్ నుంచి మండల తహసీల్దార్ కార్యాలయం వరకు



వారు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిటి ఇమ్రాన్‌కు వారు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి మందా కుమార్ మాదిగ, ఎమ్మెస్పీ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు, ఎమ్మెస్పీ జిల్లా ఇంచార్జ్ ఏపూరి వెంకటేశ్వర్లు, సిపిఐఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య, బిఎస్‌పి జిల్లా ఇంచార్జ్ కర్రి కృష్ణ, మండల సిపిఎం నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు, ఐఎఫ్‌టియు పాలేరు డివిజన్ కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, ఎమ్మెస్పీ పాలేరు డివిజన్ ఇంచార్జ్ వంగూరి ఆనందరావు, కోకన్వీనర్ పగిడికత్తుల ఈదయ్య, మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ వడ్డమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు చేపట్టండి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**



సీజనల్ వ్యాధులు ప్రభలకుండా వైద్య సిబ్బంది తగిన జాగ్రత్తలు చేపట్టాలని డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ బి.రాంబాబు తెలిపారు. డెంగ్యూ వ్యాధి ప్రభలకుండా గ్రామాలలో డ్రైడేలను సక్రమంగా నిర్వహించాలన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బి.రాంబాబు, పివోడిటిటి డాక్టర్ మోత్యా ఆకస్మికంగా సందర్శించారు. హస్పిటల్‌లో రికార్డులను, ప్రయోగశాలను, ఫార్మసి, కోవిడ్ వ్యాక్సినేషన్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ చావా దుర్గ, హెచ్ఇవోలు వీరన్న, చంద్రశేఖర్, ఏఎన్ఎంలు, పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా శాంత

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి నామినేటెడ్ పాలకవర్గం చైర్మన్‌గా రాయగూడెం గ్రామంకు చెందిన నంబూరి శాంత నియామకమైనారు. ఇక్కడి వ్యవసాయ మార్కెట్ కమిటి నామినేటెడ్ పాలకవర్గంను నియామకం చేస్తూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వ్యవసాయ మార్కెట్ కమిటి



వైస్‌చైర్మన్‌గా కట్టా రామిరెడ్డి, పాలకవర్గం డైరక్టర్లుగా గందరపు నాగేశ్వరరావు, సయ్యద్ మస్తాన్, గడ్డం లక్ష్మయ్య, బాణోతు బాసు, దండా నర్సింహరావు, పడిశాల గోవయ్య, సంగబత్తుల లక్ష్మారెడ్డి, దొనగరి శ్రీనివాస్, బత్తుల వీరారెడ్డి, పాము శిల్వరాజ్, బోనగిరి రామశేషయ్య, నాలవెల్లి సందీప్, నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఖమ్మం డిఎంవో, కూసుమంచి ఏడిఏలు నియామకమైనారు.

## భద్రమ్మకు ప్రముఖుల ఘన నివాళి

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు చింతలపూడి కృష్ణయ్య సతీమణి భద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె దశదినకర్మలకు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు భద్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. అదే గ్రామానికి చెందిన బత్తుల రాధాకృష్ణ సతీమణి రామలక్ష్మీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ జిల్లా నాయకులు పోటు ప్రసాద్, భాగం హేమంతరావు, మౌలానా దండి సురేష్, దంతాల బాలరాజు, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వ రరావు, కొమ్ము శ్రీను, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న భద్రమ్మకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సాదు రమేష్‌రెడ్డి, బండి జగదీష్, రామ సహాయం నరేష్‌రెడ్డి, జొన్నలగడ్డ రవి, హరిగోపాల్, ఇంటూరి వెంకటేశ్వరరావు, చీమ లక్ష్మయ్య, కొలిచలం వెంకటేశ్వర్లు, ఇంటూరు శేఖర్, బెల్లం చలపతిరావు, పోలేపొంగు వెంకటేశ్వర్లు, బెల్లం రాము, బత్తుల నర్సింహారావు పాల్గొన్నారు.



# తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్

ఖమ్మం ప్రభాతవార్త సెప్టెంబర్ 14



తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 16న నిర్వహించు ర్యాలీ, భోజన ఏర్పాట్ల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, 17న జిల్లా కేంద్రంలో ముఖ్యఅతిథిచే జాతీయ పతాకావిష్కరణ, 18న సాంస్కృతిక కార్యక్రమాలు, స్వాతంత్ర్య సమరయోధుల సన్మానం కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ బుధవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో పేర్కొన్నారు. జిల్లాలో తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సోమేష్ కుమార్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి మూడురోజుల పాటు నిర్వహించు తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్‌లు, పోలీస్ ఉన్నతాధికారులతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను జిల్లాలో సెప్టెంబర్ 16 నుండి 18 వరకు కట్టుదిట్టంగా నిర్వహించాలని, 16న ప్రతి నియోజకవర్గంలో నిర్వహించే ర్యాలీ రూట్‌మ్యాప్ తయారు చేయాలని సూచించారు. నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధుల సహకారంతో 15వేల మందితో భారీ ర్యాలీ, సమావేశం నిర్వహించాలని, ర్యాలీ అనంతరం నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. అధిక సంఖ్యలో భోజనానికి హాజరవుతున్న నేపథ్యంలో భోజనానికి ప్రత్యేక కౌంటర్లు మండలాల వారీగా ఏర్పాటు చేయాలని



సూచించారు. 17న జిల్లా కేంద్రాల్లో ముఖ్య అతిథిచే జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని, హైదరాబాద్‌లో జరిగే ఆదివాసీ భవన్, బంజారా భవన్ ప్రారంభానికి జిల్లాకు కేటాయించిన లక్ష్యాల మేరకు ఎస్టీలను తరలించాలని, బస్సు, భోజన సౌకర్యాలు కల్పించేందుకు అదనపు నిధులు విడుదల చేశామని తెలిపారు. సెప్టెంబర్ 18న జిల్లా కేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రముఖ కళాకారులను, స్వాతంత్ర్య సమర యోధుల సన్మానం చేయాలని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయ భవనాలు ట్రైకలర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, సుందరీకరణకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ 16న జిల్లాలో ఉన్న 5 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 15వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, స్థానిక ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకొని ర్యాలీ విజయవంతం చేస్తామని తెలిపారు. 17న జిల్లాలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామని హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఆదివాసీ, గిరిజనుల సమ్మేళనానికి జిల్లా నుంచి ఎస్టీ ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలను బస్సుల ద్వారా మండల కేంద్రాల నుంచి తరలిస్తున్నామని, వారికి అవసరమైన త్రాగునీరు, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశామని సకాలంలో హైదరాబాద్ చేరే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. సెప్టెంబర్ 18న జిల్లా కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భవనాలు ట్రై కలర్ లైటింగ్‌తో సుందరీకరణ పనులు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సమ్మేళనం పై రూపొందించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్.మధుసూధన్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు డిసిపిలు డా.శబరీష్, ఎస్.సి.బోస్, శిక్షణా అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సమైఖ్యత వారోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**-అన్ని నియోజకవర్గాల్లో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ర్యాలీ నిర్వహించాలి**

**-ప్రజలకు భోజన వసతి, తాగునీటి వసతి సౌకర్యం కల్పించాలి**

**-ఆదివాసీ గిరిజనులకు హైద్రాబాద్‌కు పంపడానికి ప్రత్యేక బస్సులు సిద్ధం**

**-కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్**

కొత్తగూడెం, ప్రభాతవార్త :





ఈ నెల 16 నుండి 18వ తేదీ వరకు నిర్వహించనున్న తెలంగాణ జాతీయ సమైఖ్యతా వారోత్సవాలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో తెలంగాణ జాతీయ సమైఖ్యతా వారోత్స వాలు నిర్వహణపై రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, విద్యా తదితర అన్ని శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. 16వ తేదీన జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తూ 15వేల మందితో పెద్ద ఎతున్న నిర్వహించనున్న ర్యాలీకి అన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమాలు పర్యవేక్షణకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అదికారులను నియమించినట్లు తెలిపారు. ర్యాలీ అనంతరం బహిరంగ సమావేశం ఉంటుందని, బహిరంగ సభ నిర్వహణకు ఎంపిక చేసిన మైదానాల్లో షామియానాలు, కుర్చీలు, మైకులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ర్యాలీ అనంతరం ప్రజలకు భోజనాలు పెట్టాలని, భోజనాల వద్ద రద్దీ లేకుండా సజావుగా జరిగేందుకు ప్రతి మండలానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ర్యాలీ నిర్వహణలో జాతీయ జెండాలను చేతబూని ప్రదర్శనగా వచ్చేందుకు జాతీయ జెండాల పంపిణీ చేసినట్లు, బహిరంగ సభ, భోజనాలు పెట్టు ప్రదేశాల్లో సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, బహిరంగ సభ నిర్వహించు ప్రదేశంలో అత్యవసర వైద్యచికిత్స కేంద్రాలు, అగ్నిమాపక వాహనాలు, అంబులెన్సులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ నెల 17వ తేదీన ఎన్‌టిఆర్ గార్డెన్‌లో సీఎం నిర్వహించనున్న ఆదివాసీ గిరిజన సమ్మేళనంలో పాల్గొనుటకు జిల్లా నుండి 4264 మంది గిరిజన ప్రజాప్రతినిదులు, గిరిజన ప్రభుత్వ సిబ్బంది హాజరవుతున్నట్లు తెలిపారు. వీరందరూ మధ్యాహ్నం 1 గంటలకు హైద్రాబాద్ వెళ్ళేందుకు 88 బస్సులను ఏర్పాటు చేశామని, అన్ని బస్సులు మండల కేంద్రాల నుండి ఉదయం బయలు దేరే విదంగా కార్యాచరణ సిద్ధం చేయాలని ప్రత్యేక అదికారులను ఆదేవించారు. ప్రైవేటు, ప్రభుత్వ కార్యాలయాలను త్రివర్ణ రంగులతో అందంగా విద్యుద్ధీకరణ చేయాలని, ఈ నెల 17వ తేదీన అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని తెలిపారు. హైద్రాబాద్ వెళ్ళే బస్సులకు క్రమసంఖ్యలు వేయాలని, ప్లెక్సీలు కూడా కట్టాల్సి ఉంటుందని తెలిపారు. క్షేమంగా వెళ్ళి వచ్చేందుకు ఎలాంటి లోటుపాట్లు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఎస్పీ డా.వినత్ మాట్లాడుతూ .. ఈ కార్యక్రమాలు విజయవంతానికి అందరి భాగస్వామ్యం అవసరమని అన్నారు. అన్ని శాఖల అదికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో తెలంగాణ సమైఖ్యతా వారోత్సవాలను విజయవంతం చేయాని సూచించారు. ర్యాలీ, బహిరంగ సభలు సజావుగా సక్రమంగా నిర్వహిచుటకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం 17వ తేదీన నిర్వహించనున్న ఆదివాసీ గిరిజన సమ్మేళన గోడపత్రికను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై నియోజకవర్గ వర్గ ప్రత్యేక అధికారులను అడిగి తెలుసుకుని ఏర్పాట్లపై దిశానిర్దేశ్యం చేశారు. ఈ సమావేశంలో భద్రాచలం బస్ కలెక్టర్ కార్యా లయం నుండి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ప్రత్యేక అదికారులు స్వర్ణళత, డిఆర్‌డివో మధుసూదన్‌రాజు, మరియన్న, వెంకటేశ్వర్లు, రమాదేవీ, జడ్పీసీఈవో విద్యలత, డీపీవో రమాకాంత్, పీఆర్ మున్సిపల్ విద్యా, ఎస్సీ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయడం కోసమే ఇంటర్లీగ్ టోర్నమెంట్

**-ఐటిడిఏ, పీవో గౌతమ్‌పోట్రు**

పాల్వంచ రూరల్, ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు రాబోయే ఇంటర్లీగ్, ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్ల కొరకు వివిద క్రీడలలో పాల్గొని వారి యొక్క నైపుణ్యాలను ప్రదర్శించి, క్రీడలలో రాణించడానికి ఈ క్రీడలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు అన్నారు. బుధవారం కిన్నెరసాని స్పోర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఐటిడిఏ జిల్లా స్థాయి క్రీడలను ఆయన ప్రారంభించారు. ముందుగా డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవీతో కలిసి జాతీయ పతాకాన్ని, క్రీడా పథకాన్ని ఆవిష్కరించి, క్రీడాజ్యోతిని ప్రారంభించి, క్రీడ ప్రతిజ్ఞ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ .. గత రెండు సంవత్సరాలుగా కరోనా వలన ఎటువంటి క్రీడలు జరుపుకోలేకపోయామని, రెండు సంవత్సరాల గ్యాప్ తరువాత ఇంటర్ సొసైటీ , లీగ్ సొసైటీ క్రీడల కొరకు విద్యార్ధిని, విద్యార్థులను వారికి ఇష్టమైన క్రీడలలో పాల్గొనేలా మండల స్థాయి, పాఠశాల స్థాయి, డివిజన్ స్థాయి క్రీడలు నిర్వహించడం జరుగుతుందని, అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్ధిని, విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడలలో అవకాశం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. క్రీడలలో పాల్గొని విద్యార్థిణి, విద్యార్థులు తప్పనిసరిగా సిక్స్ ఇంటర్ లీగ్ సొసైటీలలో పాల్గొని అన్ని క్రీడలలో విజయం సాధించిన మన ఐటిడిఏకు మంచి పేరు తీసుకురవాలని సూచించారు . అనంతరం రాష్ట్ర స్థాయి హైజంప్‌లో పథకం సాదించిన కచనపల్లి క్రీడాకారణి పూణ్‌కరుణను, పిడీ సునందను సత్కరించారు అనంతరం వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులకు పరిచయం చేసుకుని తప్పనిసరిగా గెలవడానికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి వీరునాయక్, ఎస్‌సీఎంవో రమణయ్య, రిటైర్డ్ హెడ్మాస్టర్ వ్యాఖ్యాత చక్రవర్తి, డీఈ రాములు, ఏఈ శ్రీకాంత్ భద్రా చలం, ఇల్లందు, ఖమ్మం, దమ్మపేట, పాల్వంచ, ఏటిడివోలు నరసింహారావు, రూపాదేవీ, తిరు మలరావు, చంద్రమోహన్, పీడీలు బుగ్గ వెంక టేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, నగేష్, గోపాల రావు, హరికృష్ణ, క్రీడలకు 80 మంది పీడీలు, పీఈ టీలు 1100 మంది విద్యార్దిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోస్టల్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

పోస్టల్ శాఖలో పనిచేసే సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని భద్రాచలం నార్త్ సబ్ డివిజన్ పోస్టల్ ఏఎస్‌పీ రవికుమార్ అన్నారు. గత రెండు సంవత్సరాలుగా భద్రాచలం డివిజన్ పోస్టల్ శాఖలో విధులు నిర్వహించి ఇటీవల మహబూబ్‌నగర్‌జిల్లాకు ఆయన బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం సబ్



పోస్టాఫీసు నందు పోస్టల్ సిబ్బంది ఏఎస్పీ రవికుమార్‌ను బుధవారం శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ .. పోస్టల్ శాఖలో అమలు అవుతున్న వివిధ పథకాలను ప్రజలకు వివరించి పోస్టల్ శాఖ అభివృద్ధికి సిబ్బంది పనిచేయాలని ఆయన తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా డివిజన్‌లో విధులు నిర్వర్తించిన సందర్భంగా దుమ్ముగూడెం పోస్టాఫీసులో తపాలా శాఖ విధులను గురించి అనుభవాలను గురించి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పోస్టుమాస్టర్ జానకిరాముడు, సిబ్బంది దుర్గాప్రసాద్, గోపాల్, కోటిరెడ్డి, సాగర్, వీరరాఘవరెడ్డి, సతీష్, వినయ్, వెంకటరాజు, తదితరులు పాల్గొన్నారు.